ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 283 | Friday 13 February 2026 | Vol.No 27 Issue No .283 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

- తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి
- కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు ,

మిగతా2లో..

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

- గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం
- రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : మూసీ పునరుద్దరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం

మిగతా2లో..

# ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

- మార్చి రెండో వారానికల్లా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశం
- సిద్ధమైన 16 ఆపరేషన్ థియేటర్లు
- రెడీగా సీటీ స్కాన్, ఎంఆర్‌ఐ మిషన్లు
- గుండె ఆపరేషన్ల కోసం క్యాథ్‌ల్యాబ్
- అవయవమార్పిడి కోసం ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్
- ఏర్పాట్లపై మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ





హైదరాబాద్,ఫిబ్రవరి12 :పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఉగాది పండుగ రోజున ఈ హాస్పిటల్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి, హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో టిమ్స్ సనత్‌నగర్ పనుల పురోగతి, డాక్టర్లు, సిబ్బంది నియామకంపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ ఫణీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ రూమ్‌లు, డయాగ్నస్టిక్స్, ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. 1000 బెడ్ల కెపాసిటీతో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్‌లో మౌలిక

మిగతా2లో..

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు

- పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం,
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఫిబ్రవరి12 : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్

మిగతా2లో..

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

- అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి12 : భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్

మిగతా2లో..

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

- ఫలించిన మంత్రి సీతక్క వినతి



హైదరాబాద్,ఫిబ్రవరి12 :గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం

మిగతా2లో..

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

- శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి12 : హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి

మిగతా2లో..

## తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

- ఉద్యమకారులకు అన్యాయం జరిగింది
- ఊహించిన దానికి భిన్నంగా నిర్ణయాలు
- అందుకే మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోంది
- కోదండరామ్ లాంటి వారు ఆలోచన చేయాలి
- తన పక్కన పైరవీకారులు లేరన్న కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి12 : తాను కచ్చితంగా రాజకీయ పార్టీని స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పార్టీ ఫక్తు రాజకీయ పార్టీగా ఉండదని కుండబద్దలు కొట్టారు. రాజకీయ పార్టీ స్థాపిస్తానంటే.. తనపై దాడి

మిగతా2లో..

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

- పెట్టుబడుల రాకుండా వైకాపా కుట్రలు
- రియల్ ఎస్టేట్ సంస్థలకు భూ కేటాయింపులు అబద్దం
- క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున కేటాయింపు
- విపక్ష సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టిన మంత్రి లోకేశ్



అమరావతి,ఫిబ్రవరి12 :రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను మంత్రి లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు బదులిచ్చారు.

మిగతా2లో..

## సింగరేణి సిఎండిగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు



హైదరాబాద్,ఫిబ్రవరి12 : సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ

మిగతా2లో..

## 15న సంత్ సేవాలాల్ జయంతి

- బంజారా భవన్‌లో కార్యక్రమాలు



హైదరాబాద్,ఫిబ్రవరి12 : ఈ నెల 15 వ తేదీ ఉదయం 11.00 గంటలకు హైదరాబాద్లో ఉన్న బంజారాహిల్స్ లోని సేవాలాల్ బంజారా భవన్లో లంబాడీ గిరిజనుల సంత్ శ్రీ సేవాలాల్

మిగతా2లో..

## సింగరేణి సిఎండిగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు

కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి

కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.

## కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఉగాదికి సనత్‌నగర్ టిమ్స్

వసతుల కల్పన తుది దశకు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. హాస్పిటల్ అత్యంత కీలకమైన 16 ఆపరేషన్ థియేటర్లు శస్త్రచికిత్సలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. రోగ నిర్ధారణ కోసం అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ , డిజిటల్ ఎక్స్-రే మిషన్ల ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తయ్యిందన్నారు. డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఇన్‌స్టాలేషన్ జరుగుతోందన్నారు. మార్చి రెండో వారం నాటికి అన్ని పనులు, ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ పక్రియ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటల్ ప్రారంభమయ్యే నాటికి టెక్నీషియన్లకు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. సనత్‌నగర్ టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ కార్డియాక్ కేర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్‌గా తీర్చిదిద్దాలని గతంలోనే అధికారులకు మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా అన్నిరకాల గుండె సంబంధిత ఆపరేషన్లు చేసేలా, అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించేలా క్యాథల్యాబ్స్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్ల ఏర్పాటుపై మంత్రి ఆరా తీశారు. క్యాథల్యాబ్ ఏర్పాటు పనులు చివరి దశలో ఉన్నాయని, ఓటీలు ట్రయల్ రన్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. నగరంలోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌పై పెరుగుతున్న రోగుల ఒత్తిడిని తగ్గించేందుకు టిమ్స్ సనత్‌నగర్ ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఆయా హాస్పిటళ్లలో శస్త్రచికిత్సల కోసం నెలల తరబడి వేచి చూస్తున్న రోగులను ఇక్కడికి రిఫర్ చేసి, త్వరితగతిన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. దీనికి సంబంధించి ఆయా హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. హాస్పిటల్ నిర్వహణకు అవసరమైన ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. పూర్తిగా కొత్త హాస్పిటల్ అయినందున.. డీఎంఈ, నిమ్స్ పరిధిలోని సీనియర్ డాక్టర్ల సేవలను సనత్‌నగర్ టిమ్స్‌లో వినియోగించుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే, పారిశుధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇప్పటికే నగరంలోని పలు కార్పొరేట్ హాస్పిటల్స్, నిమ్స్, ఎయిమ్స్‌లో అనుసరిస్తున్న పద్ధతులను డీఎంఈ నేతృత్వంలోని కమిటీ అధ్యయనం చేసి, నివేదిక అందజేసింది. ఆయా హాస్పిటల్స్‌లో అవలంభిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ విధానాలనే టిమ్స్‌లోనూ అమల్లోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మెడికల్ సర్వీసెస్‌తో పాటు సానిటేషన్, సెక్యూరిటీ వంటి నాన్ మెడికల్ సర్వీసెస్ విభాగాలు కూడా పటిష్టంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. రోగులకు ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ-హెచ్ఎంఐఎస్ (।-ఊఓఎ÷ు) సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అనుసంధానించాలని మంత్రి సూచించారు. రోగులకు, వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మార్చి 15 నాటికి పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులన్నీ పూర్తి చేసి, ఉగాది నాటికి హాస్పిటల్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణ జాగృతి పార్టీ పెట్టడం పక్కా

చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన పక్కన పైరవీకారులు లేరని.. ఎప్పుడూ ఉద్యమకారులే ఉన్నారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు కవిత. గురువారం నాడు బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ జరిగింది. ఈ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులను పట్టించుకోలేదు కాబట్టే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని పరోక్షంగా విమర్శించారు. గత పాలకులు అహంకారం ఎక్కువై ఓడిపోయారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై విమర్శలు సంధించారు. కేసీఆర్ హయాంలో అసెంబ్లీ ముందు ఉద్యమకారుడు ఆత్మాహుతి చేసుకుని చనిపోయాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సైతం ఉద్యమకారులు బంగ్లా నుంచి బయటకు గుంజుతారని జోస్యం చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత 63 సీట్లతో అధికారం ఇస్తే.. అన్ని పార్టీలను విలీనం చేసుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె నిప్పులు చెరిగారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రజాస్వామ్య విలువలు కాల రాయబడ్డాయన్నారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ ఎత్తేశారని.. సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అరెస్టులు చేశారంటూ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో ఎవర్ని గెలిపించినా.. బీఆర్ఎస్ పార్టీలోకే వెళ్తారన్న పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. చిన్న వారికి లాభం జరగలేదని తెలిపారు. కానీ మెగా కృష్ణారెడ్డి మాత్రమే కుబేరుడు అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. అలాగే ఉద్యమకారులకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలంటూ ప్రొఫెసర్ కోదండరాంకు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత సూచించారు. ప్రో.కోదండరాం, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరుల లాంటి వారి వల్లే సీఎం రేవంత్ రెడ్డిని ఉద్యమకారులు నమ్మారన్నారు. అయితే రెండేళ్లుగా ఎందుకు మాట్లాడటం లేదంటూ ప్రో.కోదండరాంను ఈ సందర్భంగా కవిత సూటిగా ప్రశ్నించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సంక్షేమ బోర్డు ప్రకటన చేయాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో 25 శాతం కోటాను ఉద్యమకారుల పిల్లలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన ఆరేండ్ల తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పెట్టారని మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. 1995లో వరంగల్ డిక్లరేషన్ తో మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆమె చెప్పారు. స్వరాష్ట్ర ఉద్యమంలో మారోజు వీరన్న, గద్దర్ లాంటి వారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ తెలంగాణ గడ్డపై విరామం లేకుండా ఒకదాని తర్వాత మరొక ఉద్యమం కొనసాగుతూనే వచ్చిందన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారని, నిప్పుకణికలా మండుతున్న ఉద్యమాన్ని అగ్గిరాజేసిండని అన్నారు. 2014లో తెలంగాణ తెచ్చుకున్నంక ఉద్యమకారులకు దక్కుతదని అనుకున్నమో వారికి న్యాయం జరగలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని ఎక్కడైనా ఉద్యమకారులకు పదవులు దక్కితే వారు మిగతా వారిని పురుగులను చూసినట్లు చూశారని విమర్శించారు. 'తెలగాణ ఉద్యమ సమయంలో మనను కొట్టించారో వారు సార్ పక్కనే చేరింద్రు.. కేశవరావు జాదవ్ చనిపోతే ఆయనకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయా..? జయశంకర్ బొమ్మ కేబీఆర్ పార్కు వద్ద పెట్టాలని నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను పదే పదే అడిగిన.. సుప్రీంకోర్టు తీర్పు అడ్డొచ్చింది.. ట్యాంకు బండ్ మీద పెడతామన్న పెట్టుకోలేక పోయినం.. అక్కడున్న ఆంధ్రోళ్ల విగ్రహాలు తీస్తరని అనుకున్నం... తీయకపోతివి.. కనీసం మనోళ్ల విగ్రహాలైన పేట్టకపోతివి.. ఆ బాధ వెంటాడుతూనే ఉన్నది. ఇప్పుడొచ్చినైన ఎవరి బొమ్మలు పెడుతుండో అర్థం కాని పరిస్థితి ఉంది. ఉద్యమానికి వ్యతిరేకంగా గన్ను పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డిని గెలిపించుకున్నం.. ఆయనకు ఏం సోయి ఉంటది తెలంగాణ అంటే. రవీంద్ర భారతిలో గద్దర్, బిరదరాజు రామరాజు, సుద్దాల విగ్రహాలు ఉండాల్సింది... ఎవరి విగ్రహాలున్నాయి. చేతులో ఉన్నప్పుడు చేసుకోలేదు. ఇప్పుడు మన చేతులో పోరాటం తప్ప ఏమీ లేదు. ఇప్పుడు పోరాడితేనే ఉద్యమ కారులకు న్యాయం జరుగుతుంది.' అని కవిత అన్నారు. తెలంగాణలోని ప్రైవేట్ సంస్థల్లో స్తానికులకు 20 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును పాస్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని చెప్పారు. వందల, వేల సంఖ్యలో ఉద్యమకారులు ఈ రాష్ట్రంలో ఉన్నారని, ఇందుకోసం యాప్ లాంచ్ చేశామని అందులో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాబోయే బ్జడెట్లో నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేయకుంటే ఊరుకునేది లేదని సీఎం రేవంత్ రెడ్డిని కాదు ప్రొఫెసర్ కోదండరామ్ ను హెచ్చరిస్తున్నానన్నారు.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డులు

సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. పక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజెన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళుతున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ? 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అ÷-దదెకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.

# తల్లికి వందనంపై మండలిలో మాటల యుద్ధం

- ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదన్న బొత్స
- ఫీజు రియంబర్స్‌మెంటులో ఎంత ఇచ్చారని నిలదీత
- బొత్లస వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి పార్థసారథి

అమరావతి,ఫిబ్రవరి12 : తల్లికి వందనంపై శాసన మండలిలో మాటల యుద్ధం నడిచింది. శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి - వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7-8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. మండలిలో గవర్నర్ ప్రసంగంపై టీడీపీ.. ధన్యవాదాల తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. తీర్మానంపై చర్చలో వైఎస్సార్‌సీపీ సభ్యులు సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మంత్రి పార్థసారథి ఎదురుదాడికి దిగారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు మొత్తం ఇచ్చారా? అంటూ శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. 80 శాతం మందికి పైగా విద్యార్థులకు ఏడు నుంచి ఎనిమిది వేల రూపాయల మాత్రమే ఇచ్చారని.. రికార్డుల ప్రకారమే మాట్లాడుతున్నామని తెలిపారు. 'నేను మాట్లాడిన మాటలు తప్పైతే రికార్డుల నుంచి తొలగించండి. నేను చెప్పింది వాస్తవమోకాదో మీ అధికారులతో విచారణ చేయించండి. తప్పు నాదైతే సభకు క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధం' అంటూ బొత్స సవాల్ విసిరారు. తానూ 15 ఏళ్లు మంత్రిగా పనిచేశానని.. మీరు మాకు సభా సాంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం లేదని బొత్స పేర్కొన్నారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. సభ అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రశ్నోత్తరాల్లో రెండు అంశాల పై చర్చ నడిచిందన్నారు. భూములు 99 పైసలుకే ఇవ్వడం పై ప్రశ్నించామని.. కానీ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని తెలిపారు. వైఎస్సార్ హయాంలోనే విశాఖలో ఐటీని అభివృద్ధి చేశాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 99 పైసలుకే భూములిస్తానంటోంది..

ఎందుకు కంపెనీలతో లాలూచీ పడి భూములివ్వాలంటూ బొత్స ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే అదానీ డేటా సెంటర్ వచ్చింది. సీఎం కుటుంబ సభ్యులు 5 వేల కోట్ల భూములు కబ్జా చేశారు. 5 వేల కోట్లు కాదు వెయ్యి కోట్ల భూములే తమ వద్ద ఉన్నాయని గీతం సంస్థ చెబుతోంది. వేల కోట్ల భూములు కబ్జా చేయడమేంటి?. పెన్షన్లపై ప్రశ్నిస్తే ప్రభుత్వం వద్ద నుంచి సమాధానం లేదు. గవర్నర్ ప్రసంగంపై అధికారపార్టీ సభ్యులు డబ్బాలు కొట్టారు. ప్రతీ ఒక్కరికీ 15 వేలు తల్లికం వందనం ఇస్తామన్నారు.

తల్లికి వందనం అందరికీ ఇచ్చారా అని ప్రశ్నిస్తే సమాధానం లేదు.తల్లికివందనం డబ్బులో పూర్తిగా తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. చాలామంది ఖాతాల్లో ఏడెనిమిది వేలే జమ అయ్యాయి. మేం చెప్పిన విషయాలు అవాస్తవమని నిరూపిస్తే మా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని చెప్పా. మేం వేసిన ప్రశ్నకు అడ్డగోలుగా మంత్రి సమాధానం చెబుతున్నారు. 15 ఏళ్లు నేను కూడా మంత్రిగా చేశా. మేం బాధ్యతారాహిత్యంగా వివరాలు లేకుండా ఏ విషయాన్ని ప్రశ్నించం. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి. మీకు చేతనైతే మీ అధికారులతో ఎంక్వైరీ చేయించండి. మేం చెప్పింది అసత్యమని నిరూపించండి. ఈ సమావేశాలు ముగిసేలోపు తల్లికి వందనం బకాయిలను పూర్తిగా చెల్లించాలి. ప్రతిపక్షం చెప్పిన విషయాలను కనీసం పరిగణలోకి తీసుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చాలా బాధ కలిగిస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చాక కొత్తదా ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదు. గత వైఎస్సార్‌సీపీలో ఏడాదికి రెండు సార్లు కొత్త పెన్షన్లు ఇచ్చాం. కానీ ఈ ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్దిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిం దని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకా నొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మీమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయాను కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

## చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు.ఒంటరిగా రోడ్లపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలో ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లేందుకు ఇద్దరి యువకులు ప్రయత్నించారు.



బాసర:ఫిబ్రవరి 12:విజన్ ఆంధ్ర న్యూస్.బాసర గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వోని సవిత అనే మహిళ మెడలో నుండి మూడు తులాల బంగారు గొలుసు స్నాచింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది.ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న మహిళను దుండగులు బైక్ పై వచ్చి ఆమె మెడలో ఉన్న గొలుసును ఎత్తుకెళ్లి క్రమంలో మెడ పై ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు గమనించి బైక్ పై వెళ్తున్న వారిని వెంబడించడంతో దుండగులు పారిపోయారు.సుమారు 3 తులాల బంగారు గొలుసుతో చోరీకి పాల్పడుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వెంకటేశ్వరకాలనీలో దొంగలు చోరీ కోసం తిరుగుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.

## అచ్చంపేటలో రూ. 50 కోట్లతో మూడో ఆక్వా కల్చర్ కేంద్రం ఏర్పాటు

**రాష్ట్ర మత్స్యశాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**ముదిరాజ్ లకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి**

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి అచ్చంపేట పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన మంత్రి ఎమ్మెల్యే వంశీకృష్ణ**



అచ్చంపేట ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర)అచ్చంపేటలో 50 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో మూడో ఎక్కువ కల్చర్ కేంద్రం ఏర్పాటు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేరినట్లు రాష్ట్ర మత్స్యశాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు గురువారం అచ్చంపేట పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలను అచ్చంపేట ఎమ్మెల్యే కృష్ణతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుందామని అన్నారు ముదిరాజులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆయన పేర్కొన్నారు ముదిరాజులను బిసి-డి నుంచి బీసీఏకి మార్చే అంతవరకు పోరాటం కొనసాగుతుందన్నారు పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్తామని మంత్రి శ్రీహరి అన్నారు చంద్ర సాగర్ వద్ద 100 ఎకరాల్లో ఆక్వా కల్చర్ కేంద్రమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఇందుకోసం ఎమ్మెల్యే వంశీకృష్ణ చెరువుతో ఇక్కడ కేంద్రం ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాల్లో ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు అదేవిధంగా ముదిరాజులకు 88 వేల చేప పిల్లలను దిగుమతి చేయడం జరుగుతున్నారు చెరువులో చేపకులను వదిలి ముదిరాజుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని ముదిరాజులు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సామాజికంగా ఎదగాలని మంత్రి సూచించారు ముదిరాజుల కుటుంబాల పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేందుకు ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం మొదటి సారి అని ఆయన అన్నారు అచ్చంపేట నియోజకవర్గం లోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు దిండి ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేసి మత్స్య కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందన్నారు అచ్చంపేట నియోజకవర్గం లో వద్ద చంద్రసాగర్ మత్స్య కార్మికులతో మంత్రి సమావేశమై వాళ్ళ అంశాలపై చర్చించారు అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో పాలసీద్రీకరణ కేంద్రాన్ని స్థాయిని పెంచి పాల ఉత్పత్తిని అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు అచ్చంపేట పట్టణంలో రాజు మినీ ఎన్టీఆర్ స్టేడియం ను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు అచ్చంపేట పట్టణంలో వివిధ కాలనీలో ఎమ్మెల్యేతో కలిసి మంత్రి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పాల కేంద్రం చైర్మన్ నరసయ్య యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ రామనాథం కాశన్న యాదవ్ చంద్రమోహన్ నాయకులు కార్యకర్తలు మత్స్య కార్మిక శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు.ఒంటరిగా రోడ్లపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలో ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లేందుకు ఇద్దరి యువకులు ప్రయత్నించారు.



బాసర:ఫిబ్రవరి 12:విజన్ ఆంధ్ర న్యూస్.బాసర గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వోని సవిత అనే మహిళ మెడలో నుండి మూడు తులాల బంగారు గొలుసు స్నాచింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది.ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న మహిళను దుండగులు బైక్ పై వచ్చి ఆమె మెడలో ఉన్న గొలుసును ఎత్తుకెళ్లి క్రమంలో మెడ పై ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు గమనించి బైక్ పై వెళ్తున్న వారిని వెంబడించడంతో దుండగులు పారిపోయారు.సుమారు 3 తులాల బంగారు గొలుసుతో చోరీకి పాల్పడుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ టీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వెంకటేశ్వరకాలనీలో దొంగలు చోరీ కోసం తిరుగుతున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు.

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

**లోక్‌సభలో బిజెపి ఎంపి నిషికాంత్ దూబె తీర్మానం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12: కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాలం నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాహుల్ సోరస్ సంస్థతో చేతులు కలిపి దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ ఈరోజు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. నేను ప్రతిపాదించిన తీర్మానంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయనను జీవితకాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అభ్యర్థించాను' అని అన్నారు. కాగా, నిన్న రాహుల్‌గాంధీ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయిందని, భరతమాతను అమ్మేశారని వ్యాఖ్యానించారు. మరుసటి రోజే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి ఎంపి తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో 'సబ్‌స్టాంటివ్ మోషన్' దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానంపై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్‌గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## సైబరాబాద్ కమిషనరేట్ 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించిన పేట్‌బషీరాబాద్ పోలీసులు

**జాతీయ పతాక ఆవిష్కరణ సిబ్బందితో కేక్ కట్ టీఎన్ఆర్ మాల్‌లో ప్రజలతో మమేకం, మిఠాయిల పంపిణీ**



పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర):సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ స్థాపనా దినోత్సవాన్ని పురస్కరించుకుని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కమిషనరేట్ ఏర్పాటుతో ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ మరింత బలోపేతం అయిందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో పోలీసులు కట్టుబడి ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. తదనంతరం టీఎన్ఆర్ మాల్‌లో పోలీస్ సిబ్బంది ప్రజలతో మమేకమై, వారితో చర్చలు జరిపి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం ద్వారా భద్రతా వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని సంకల్పం వ్యక్తం చేశారు. వేడుకల ముగింపులో సిబ్బంది, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి




ముధోల్:12ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర న్యూస్.కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ముధోల్ సివిల్ సప్లై గోదాం హమాలీ లు అన్నారు. గురువారం ఏఐటియూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సివిల్ సప్లై గోదాం వద్ద హమాలీ లు నిరసన సమ్మెను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ 2018లో 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జి రామ్ జి పేరుతో పతకాన్ని తీసుకోవచ్చి కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అలాగే నూతన విద్యుత్ సవరణ, విత్తన బిల్లులను తీసుకు రావడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లను ప్రోత్సహించేందుకే ఇటువంటి చట్టాలను తీసుకువస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చట్టాలను రద్దుచేసి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ లు బదర్,గౌతమ్, మసూద్, హైమద్, ఖదీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ లో సరోజినీ నాయుడు జయంతి



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)ఆంగ్ల భాషలో అద్భుతమైన కవిత్వం రాసిన గొప్ప కవయిత్రి సరోజినీ నాయుడు అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని 13 వ నెంబర్ బస్తీలో గల 'విజ్ఞాన్' విద్యా సంస్థలో గురువారం సరోజినీ నాయుడు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ సరోజినీ నాయుడు రాసిన కవితల మాధుర్యానికి మెచ్చి ఆమెను' నైటింగేల్ ఆఫ్ ఇండియా' ( భారత కోకిల) అని పిలుస్తారని, పాశ్చాత్య కవితా రూపాలను ఉపయోగించి భారతీయ ఇతివృత్తులు, సంస్కృతిని ప్రపంచానికి ఆంగ్లభాష ద్వారా చాటిచెప్పిన మొదటి భారతీయ కవయిత్రులలో ఆమె ఒకరని అన్నారు. సరోజినీ నాయుడు 12 ఏళ్ల వయసులోనే ఆంగ్లంలో ప్రావీణ్యం సంపాదించి మద్రాసు విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్ పూర్తి చేసి రికార్డు సృష్టించారని,ఆమె ప్రసంగాలు, రచనలు ఆంగ్లభాషపై ఆమెకున్న అపారమైన పట్టును ప్రతిబింబిస్తాయని పేర్కొంటూ ఆమె రాసిన కవితలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయని తెలియజేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన 'విజ్ఞాన్ 'విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ సరోజినీ నాయుడు ఉన్నత విద్యను కేంబ్రిడ్జ్ లో అభ్యసించి భారతదేశానికి తిరిగి వచ్చిన పిదప స్వాతంత్ర సమరంలో గాంధీజీతో కలిసి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని వివరించారు. 'ది గోల్డెన్ త్రెషోల్డ్', 'ది బర్డ్ ఆఫ్ టైమ్', 'ది బ్రోకెన్ వింగ్ ' మొదలగు రచనలు ఆమెలోని సృజనాత్మకత, భాషా ప్రావీణ్యత, లోతైన అవగాహన, సుందరమైన శైలికి అద్దం పడతాయని తెలిపారు. విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య తన ప్రసంగంలో సరోజినీనాయుడు పుట్టినరోజును జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటారని పేర్కొంటూ ఆంగ్ల భాష పై ఆమెకున్న అపారమైన పరిజ్ఞానం నేటి తరం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని , ఆమె కవితలు భారతీయ సామాజిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయని తెలుపుతూ సాహితీనివేశం, అభ్యుదయభావాలు, దేశభక్తి కలగలిపిన ఉన్నతవ్యక్తిత్వం గల సరోజినీనాయుడు స్వతంత్ర భారతదేశంలో గవర్నర్ గా కూడా తమ సేవలు అందించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా భాసిల్లారని పేర్కొంటూ ఇలాంటి గొప్ప వ్యక్తి తెలుగు నేల హైదరాబాద్ లో జన్మించటం తెలుగు వారందరికీ గర్వకారణమని, ఆమె జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

## ఈబీపీ ఉత్పత్తి లక్ష్య సాధనకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

**ప్రశ్నించిన ఎంపీ రఘురాం రెడ్డి**



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం అమలు, లక్ష్య సాధనపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమం (ఈ20) లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? 3వ తరం (3+) ఎథనాల్ ఉత్పత్తికి ప్రత్యేక బ్లూప్రింట్ ఉందా? లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత ఉత్పత్తి సామర్థ్య పెంపుపై చేపట్టిన చర్యలేమిటి? అని వివరాలు కోరారు.దీనికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఈ20 శాతం లక్ష్య సాధన దిశగా చర్యలుదేశంలో ఎథనాల్ మిశ్రమాన్ని దశలవారీగా పెంచుతూ 20 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెరకు మొలాసిస్‌తో పాటు ధాన్యాలు, ఎఫ్‌సీఐ బియ్యం, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ ఫీడ్‌స్టాక్‌లను అనుమతించడం ద్వారా ఉత్పత్తి విస్తరణకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఎథనాల్ కొనుగోలుకు కేంద్రం నిర్ణయించిన ధరల విధానాన్ని అమలు చేస్తున్నట్లు, డిస్టిలరీల స్థాపన--విస్తరణకు వడ్డీ సబ్సిడీ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.లిజీఎస్టీ తగ్గింపు.. దీర్ఘకాల ఒప్పందాలుఈబీపీ కింద సరఫరా చేసే ఎథనాల్‌పై జీఎస్టీని 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలు కుదుర్చడం ద్వారా సరఫరా స్థిరత్వం కల్పిస్తున్నట్లు వివరించారు.అడ్వాన్స్ బయోఫ్యూయెల్స్, 3జీ ఎథనాల్ ప్రాజెక్టులకు 'ప్రధాన మంత్రి జీ-వాన్' యోజన కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. 2జీ--3జీ ఎథనాల్ పరిశోధనలకు ఊతంలిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి పరిశోధనలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.రోజుకు 10 టన్నుల బయోమాస్ ప్రాసెసింగ్ సామర్థ్యంతో యూనిట్ ఏర్పాటు చేసి సుమారు 3,000 లీటర్ల ఎథనాల్ ఉత్పత్తి సాధ్యమవుతోందని చెప్పారు.అదేవిధంగా ఐఓసీఎల్ ఆర్‌డడి విభాగం 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధి చేసి పనిపట్‌లో డెమన్‌స్ట్రేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థలు కూడా లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధిపై చర్యలు చేపట్టినట్లు సమాధానంలో వెల్లడించారు.

# మోడి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం

## కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలి ఎంఎల్ఏ కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర):కేంద్రంలోని బిజేపి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతోందనిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా కార్మిక, కర్షక, ఉద్యోగ, మహిళా, మోటార్ ట్రాన్స్పోర్టు, ఆటో, క్యాబ్, భారీ వాహనాలు, పలు వర్గాలు సమ్మెల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని మెయిన్ రోడ్లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా రూపొందించి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టను కొడుతుందన్నారు. ఈ సమ్మెలో భాగంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వారితో పాటుగా ఆశాలు, అంగన్ వాడీలు పంచాయితీ కార్మికులు ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాదరని ఇదికేంద్ర ప్రభుత్వ వైఖరికి దేశం తెలుపుతున్న నిరసనన్నారు. దేవుడు మోడికి మాత్రమే దేవుడు కాదని శ్రీరాముడు ప్రజలందరికీ దేవుడని, ఇదే విషయాన్ని పదేపదే బూచిగా చూపించడం హాస్యాస్పదం అన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే వారికి కనీస వేతనాలు పెంచాలని, సింగరేణిలో బొగ్గుబావుల వేలంతో పాటు పలు సంస్థల ప్రైవేటీ కరణను నిలిపేయాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి అందరికీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని విత్తన విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అడ్డదారిలో తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెతో బిజేపి ప్రభుత్వ తప్పుడు విధానాలపై ప్రజలు, కార్మికులు కర్షకులకు పూర్తి అవగాహన వచ్చిందని చెప్పారు. ప్రజా, కార్మిక కర్షక విధానాలు అవలంభించే పాలకులు ఎక్కువ కాలం నిలువలేరని ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సహాయ కార్యదర్శులు గెడార్డు నగేష్ వాసిరెడ్డి మురళీ గ్రామ పంచాయితీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, అంగన్ వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి విద్యానగర్ సర్పంచ్ శాంతిప్రియతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి: హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్లో గురువారం రోజున రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయబడినాయి. ఈ కిట్లను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) దాతలు : ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ కుడా చైర్మన్ : ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వాసవి ఫెర్టిలిటీ హాస్పిటల్: డా. రాకేష్ వాసవి రెడ్డి, వంగ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ : డా. వంగ హేమంత్ రెడ్డి సహకారంతో జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ ఇప్పటివరకు 6 నెలలు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు: ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరి వేణుగోపాల్, టిబి బాధితులు, టిబి విభాగం సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)నిన్నటి రోజున జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రేపటి రోజున జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండడంతో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు ఉదయం 6గంటల నుండి మరుసటి రోజు అనగా 14తారీఖు ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.


# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర) కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పురస్కరించుకుని, పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయ గోడౌన్ లో కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా కారణ దృష్ట్యా మరియు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈనెల 13వ తేదీన ట్రాఫిక్ డైవర్షన్ విధిస్తున్నట్లు జిల్లా పోలీస్ శాఖ ప్రకటించిందిట్రాఫిక్ ఆంక్షల వివరాలు:సమయం: ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.పూర్తిగా నిలిపివేయబడే మార్గాలు:కలెక్టర్ ఆఫీస్ మలుపు: ప్రోబెల్స్ స్కూల్ నుంచి వడ్లూరు వెళ్లే మార్గంలో కలెక్టర్ ఆఫీస్ మూల మలుపు నుండి వాహనాల కలెక్టర్ ఆఫీస్ వచ్చే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయి.రామారెడ్డి రోడ్‌లోని గుమస్తా కాలనీ మూల మలుపు నుంచి కలెక్టర్ ఆఫీస్ మరియు ఎస్పీ కార్యాలయాల ముందున్న 100 ఫీట్ల రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిపివేయబడతాయి.యథావిధిగా కొనసాగే మార్గాలు:కామారెడ్డి పాత బస్టాండ్ నుంచి వడ్లూరు--పోసానిపేట వెళ్లే రోడ్డులో రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి.కామారెడ్డి నుంచి గార్గుల్--రామారెడ్డి వెళ్లే రోడ్డు కూడా రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి.కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరుతున్నాము. పైన పేర్కొన్న సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలకు సూచించారు.


## కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ శాతం 69.48 పోలింగ్

### - జిల్లా యంత్రాంగానికి పెను సవాలుగా దొంగ ఓటు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర)భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఎన్నికల ప్రక్రియ కొంతమంది నీచ రాజకీయాల వల్ల అభాసుపాలు అవుతుంది. కామారెడ్డి జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోకామారెడ్డి జిల్లా వ్యాప్తంగాపోలింగ్ శాతం 69.48 పోలింగ్ నమోదయింది. మున్సిపల్ ఎన్నికల్లోభాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అధికార యంత్రాంగానికి, క్షేత్రస్థాయి సిబ్బందికి ఎయప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారు. కామారెడ్డి,బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద లలో గత పది రోజులుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపాలిటీ లో బుధవారం జరిగిన ఎన్నికల్లో దొంగ ఓటు కలకలం రేపింది. ఇది జిల్లా యంత్రాంగానికి పెను సవాలుగా మారింది. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంఘటన స్థలానికి ఏఎస్పీ చైతన్య రెడ్డి, సిఐ నరహరి రామన్, ఎస్సైలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దొంగ ఓటు కలకలాన్ని సద్దుమణిగించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉందా? లేక ప్రతిపక్షాలను తట్టుకోలేక ఎవరైనా చేసిన కుట్ర? ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని ప్రతి చోట ఆధార్ కార్డు లింక్ చేసినప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానం దూసుకుపోతున్న కాలంలో దొంగ ఓటు ఎలా వచ్చింది అనేది పట్టణ ప్రజలకు పెద్ద ప్రశ్నల మిగిలింది. ఈ ఘటన జరగడానికి కారకులు ఎవరు. ఇంటింటి ప్రచారంలో భాగంగా రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందిని పంపించి ఓటరు పేరు, ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు పరిశీలించి సర్వే నిర్వహించారు. ఎంతో పకడ్బందీగా నిర్వహించిన ఈ సర్వేలను తలకిందులు చేస్తూ దొంగ ఓటు ఎలా వేశారు. అనేది అధికారులు ఛేదించాల్సిన చిక్కుముడి. ఈ ఓటు వెనకాల ఉన్నది అధికారులా?రాజకీయ పార్టీలా? ఇదిలా ఉండగా 9వ వార్డులో ఓటమి భయంతో బిజెపి నాయకుడిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ప్రజాస్వామ్య విలువల్ని కాలరాయడమే. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులు, ఎల్లారెడ్డిలో 12 వార్డులు, బాన్సువాడ లో 19 వార్డులు, బిచ్కుంద లో 12 వార్డులు మొత్తం జిల్లాల్లో 92 వార్డులలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల పోలింగ్ శాతం 69.48 శాతం పోలింగ్ జరిగింది.

# మున్సిపోల్స్ : కాంగ్రెస్ హుషారు బీఆర్ఎస్, బీజేపీ దిగాలు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర)తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో దాదాపు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదు అయింది. ఈ ఎన్నికలు అనధికార రిఫరెండమే. పట్టణ ప్రజల పల్స్ తెలుస్తుంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి ఉండే సానుకూలత ఈసారి కూడా కాంగ్రెస్‌కు స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పట్టణ పరిపాలనపై తీసుకుంటున్న నిర్ణయాలు ఓటర్లను ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది. సుమారు 80 శాతానికి పైగా మున్సిపాలిటీలను గెలుచుకుంటామన్న కాంగ్రెస్ ధీమా ఫలితాల్లోనూ ప్రతిబింబించే అవకాశం ఉంది.లిరెండో స్థానం కోసం హోరాహోరీ -- బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీమున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ తర్వాత రెండో స్థానంలో ఎవరు నిలుస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. క్షేత్రస్థాయిలో ఉన్న బలమైన కేడర్ , గత పదేళ్ల పాలన గుర్తింపుతో బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీల్లో రెండో స్థానాన్ని నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. అయితే, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా చూస్తే అది నామమాత్రపు పోటీకే పరిమితమయ్యే సూచనలు ఉన్నాయి. బీజేపీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, సంస్థాగత నిర్మాణం గట్టిగా ఉన్న మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోనుంది. కనీసం ఇరవై మున్సిపాలిటీలు గెల్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ ప్రాథమికంగా అంచనాకు వచ్చింది.కార్పొరేషన్లలో మారుతున్న సమీకరణాలుఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో పరిస్థితి మున్సిపాలిటీలకు భిన్నంగా ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ఐదు కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్షంగా దూసుకుపోయే అవకాశం ఉండగా, రెండు చోట్ల బీజేపీ గట్టి పోటీనిస్తోంది. ముఖ్యంగా కరీంనగర్, నిజామాబాద్ వంటి పట్టణాల్లో మతపరమైన , రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఇక్కడ మజ్లిస్ ( పార్టీ నిర్ణయాత్మక శక్తిగా మారనుంది. మజ్లిస్ మద్దతుతో కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ పరోక్ష సహకారంతో మజ్లిస్ మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.**బీఆర్ఎస్ దీన స్థితికి నిదర్శనమా?** ఈ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ చెబుతున్నట్లుగా ప్రభుత్వ వ్యతిరేకతను ప్రతిబింబించడం కంటే, ఆ పార్టీ సొంత బలహీనతలను బయటపెట్టేలా ఉండనున్నాయి. వరుస ఓటములతో కుంగిపోయిన కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు ఈ ఎన్నికలు ఒక అవకాశంగా భావించినా, ఫలితాలు ఆ పార్టీకి ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉందిమొత్తంగా చూస్తే, తెలంగాణ ఓటర్లు ప్రభుత్వం మార్పు తర్వాత కనీసం రెండేళ్ల పాటు అదే ధోరణిని కొనసాగించాలని కోరుకుంటున్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టం చేస్తోంది. ఫలితాలను బట్టి రాజకీయాలు మారనున్నాయి. శుక్రవారం తెలంగాణ రాకీయాల్లో ఓ బిగ్ డే అనుకోవచ్చు.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు 480 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

### -- పాలమూరు యూనివర్సిటీ వద్ద 163 దీచీూా (144 సెక్షన్) అమలు

### -- విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం

### -- జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికల ఓట్ల లెక్కింపుకు 480 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు.మున్సిపల్ ఎన్నినికల పక్రియ శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ, బండమీదిపల్లి వద్ద నిర్వహించబడనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి విస్తృత భద్రతా ఏర్పాట్లపై గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ పలు సూచనలు చేశారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 480 మంది పోలీసు సిబ్బందితో మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. లెక్కింపు కేంద్రం పరిసర ప్రాంతాల్లో 163 దీచీూా ప్రకారం నిషేధాజ్ఞలు (సెక్షన్ 144 అమలు) శుక్రవారం ఉదయం 6.00 గంటల నుండి శనివారం ఉదయం 6.00 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.లెక్కింపు కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అగ్గిపెట్టెలు, లైటర్లు, ఇంక్ బాటిల్స్, పేలుడు పదార్థాలు లేదా భద్రతకు ముప్పు కలిగించే ఏవైనా వస్తువులు లెక్కింపు కేంద్రంలోకి తీసుకురావడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. తనిఖీలు నిర్వహించే భద్రతా సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చడం వంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం



చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గెలిచిన మరియు ఓడిన అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హెచ్చరించారు.లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, క్యూఆర్‌టీల, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీములు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ టౌన్, భూత్పూర్ మరియు దేవరకద్ర ప్రాంతాల్లో ఫలితాల అనంతరం గెలుపు-ఓటమి నేపథ్యాలలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముఖ్యమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన పహారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పాలమూరు యూనివర్సిటీ వద్ద ఓట్ల లెక్కింపుకు నియమించబడిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.జానకి, బందోబస్తు సూచనలు ఇచ్చి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడుతూ ఎన్నికల ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ క్రమంలో అదనపు ఎస్పీ చీదీ రత్నం,ూా= అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఌూా వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెల్ ఌూా గిరి బాబు, ఐజ=దీ ఌూా రమణా రెడ్డి, రూరల్ సీఐ గాంధీ నాయక్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత డిగ్రీ కాలేజి విద్యార్థికి ఘన సన్మానం

ఖమ్మం ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ ఢ పిజి కళాశాల విద్యార్థి జే అఖిల్ (బీకాం) జనవరి 26న ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రధానమంత్రి సమక్షంలో పాల్గొని ఈరోజు ఖమ్మం కు రావడం జరిగింది. అందుకుగాను ఈరోజు కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అఖిల్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా సిహెచ్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు పూర్వ సంవత్సరములో కూడా ఇలాంటి క్యాంపులకు వెళ్లడం జరిగిందని, ముందు ముందు ఇంకా ఇలాంటి కార్యక్రమాలకు తోటి ఎన్ సి సి విద్యార్థులు కూడా వెళ్లడానికి కృషి చేయాలని మరియు ఇది ఎన్ సి సి విద్యార్థి దశలో కీలక ఘట్టం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా పి రోజా రాణి ఎన్ సి సి కోఆర్డినేటర్ సురేష్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆత్మకూర్(ఎం)ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర) పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది జోగు పారిజాత అత్త జోగు లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందరు వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ తరఫున 19,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా సర్పంచ్ నర్రముల రామలింగయ్య పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో సమానమని కష్టకాలంలో వారిని ఆదుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఖురాన్ బోధనలు యావత్ మానవాళికి మార్గదర్శిని



ఖమ్మం ,ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర) దివ్య ఖురాన్ బోధనలు యావత్ మానవాళికి మార్గదర్శిని అని స్థానిక కాలువ ఒడ్డు లోని మదర్స ఇస్లామియా దారుల్ ఉలూమ్ ఖమ్మం 2025- 2026 వార్షికోత్సవ, స్నాతకోత్సవ సభలో ముఖ్యఅతిథిగా ముఫ్తీ ప్రొఫెసర్ హదీస్ జామియా ఇస్లామీయ ఇషాతుల్ ఉలూమ్ అక్కల్ కువా మహారాష్ట్ర ముఫ్తీ ఫారూఖ్ సాహెబ్ మదని అన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు మదర్సలో జరిగిన వార్షికోత్సవం, స్నాతకోత్సవంలో సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దివ్య ఖురాన్ బోధనలు మానవాళికి మార్గదర్శినిగా ఉంటాయని ప్రతి ఒక్కరు కురాన్ ను పఠణం చేసి ఐదు పూటల నమాజును ఆచరించి మొహమ్మద్ ప్రవక్త (స. అ. స) చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆయన కోరారు..అనంతరం గ్రామీణ పరిశ్రమల ఖాదీ గ్రామోధ్యోగ్, పరిశ్రమల శాఖ మాజీ చైర్మన్ మౌలానా యూసుఫ్ జహేద్ మాట్లాడారు. ఖమ్మం నగర ముస్లిం పెద్దలు, అన్నిరంగాలలో పేరుగాంచిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర జామియతే ఉలమాయే హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మహమ్మద్ సయ్యద్ అహ్మద్ ఖాస్మి అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ. దారుల్ వులుం ఖమ్మం చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా సభికులకు తెలిపారు. భవిష్యత్తులో దారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో నీతి విలువలను కాపాడుతూ.. ధార్మిక బోధనలకు అనుగుణంగా ఆంగ్ల పాఠ్యముగా ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమికంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు సమాజంలోని ఎటువంటి రుగ్మతలకు దురాచారాలకు, నేరాలకు దూరంగా ఉండి.. ఉత్తమ పౌరులుగా సమాజంలో తీర్చిదిద్దబడే విధంగా తమ మదర్సా కృషి చేస్తుందన్నారు. తదుపరి ముఖ్య అతిథులు మహమ్మద్ ఇలియాజ్ సాహెబ్, ప్రముఖ న్యాయ నిపుణులు, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అసద్, మాట్లాడుతూ.. దివ్య ఖురాన్ బోధనలు మానవుల జీవితాలలో వెలుగు నింపుతుందని, మానవ సమాజానికి ఇహ పరలోకాలలో మార్గదర్శకం అవుతుందని తెలిపారు. భౌగోళిక శాస్త్రం, సామాజిక న్యాయం, సాంఘిక అవసరాలు, భూగోళం, ఖగోళం, తదితర ప్రపంచంలో ఉన్న అన్ని రంగాలకు సంబంధించిన విషయాలు విశేషాలు పరిష్కారాలు దివ్య ఖురాన్లో అందుబాటులో ఉన్నాయని, మతాలకతీతంగా ప్రతి మానవుడు ఈ మార్గదర్శిని అయిన ఖురాన్ గ్రంథాన్ని సంపూర్ణ అర్థంతో పటించిన పటించడంతోవారి జీవితం పరమార్థాన్ని తెలుసుకున్న వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా హిమాయతుల్లా, హఫీజ్ జకివుల్లా, హఫీజ్ జమీల్ అహ్మద్, మౌలానా అబ్దుల్ సత్తార్ సహాబ్ ఖాస్మి, మౌలానా అరీఫ్ మజాహిరి, మౌలానా సల్మాన్ ఖాస్మి, ఇమ్రాన్ ఖాస్మి, ముఫ్తీ సల్మాన్ ఖాస్మి, జనాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ హకీమ్ మహమ్మద్ జైనుద్దీన్ ఎస్ ఐ ఓ) తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోలోని చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగింది. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది. అపరహణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, ఆక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్ లో "సంస్కృతి'26" పోస్టర్ ను హర్ష ధ్వానాల తో ఘనంగా ఆవిష్కరణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)విద్యార్థి లోకంలో ఒత్తిడిని నిర్మూలించి ఆనందాన్ని నింపడమే కల్చరల్ ఫెస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్‌డబ్ల్యు చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు వెల్లడించారు.మ్యూజిక్ డ్యాన్స్ ఢ ఫైన్ ఆర్ట్స్ (యం డి యఫ్) క్లబ్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు)వారు "సంస్కృతి '26" అనే పేరుతో జాతీయ స్థాయి సాంస్కృతిక కార్నివాల్‌ను 2026 మార్చి 6-7 తేదీలలో " రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈరోజు, "సంస్కృతి '26" పోస్టర్‌ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, డీన్ విద్యార్థి వ్యవహారాల ప్రొఫెసర్ కె. శ్రీధర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, అధ్యాపకులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఢ విభాగాధిపతి, డాక్టర్ ఎం. నరసింహారావు, ఫి అర్ ఓ ఢ కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి మరియు విద్యార్థి ప్రతినిధులతో సంయుక్తంగా కలిసి కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో విద్యార్థుల హర్ష ధ్వానాల లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఫార్మర్ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కిట్స్ వరంగల్ కోశాధికారి శ్రీ. పి.నారాయణరెడ్డి మరియు హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే ఢ కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఈ సాంస్కృతిక ఉత్సవం యొక్క ప్రధాన లక్ష్యం ఆనందం మరియు బాధ్యతను కలిగి ఉండటం, ఒత్తిడిని నిర్మూలించడం అని అన్నారు. ఇది నాయకత్వ లక్షణాలను, వివిధ సామర్థ్యాలను పెంపొందించి, విద్యార్థి సమాజంలో ఆనందాన్ని పెంపొందిస్తుంది. సంగీతం, నృత్యం, లలిత కళలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల విస్ఫోటనాన్ని ఆస్వాదించడం ద్వారా దీనిని విజయవంతం చేయాలని, ఆనందం మరియు క్రమశిక్షణ మధ్య సమతుల్యతను కొనసాగించడం ద్వారా, ఐక్యతతో కలిసి పనిచేసే వారి సామర్థ్యాన్ని హైలైట్ చేయడం ద్వారావిద్యార్థి సంఘంలో నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో విభిన్న ఉత్సాహంతో ఆనందించి, మీ లక్ష్యాన్ని సాధించడానికి నిజమైన స్ఫూర్తితో ధ్యేయంగా సవాళ్లను ఎదుర్కోవాలని ఆయన విద్యార్థి లోకానికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ విద్యార్థి వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ అదనంగా ఫుడ్ ఫెస్టివల్, మిస్టర్ కిట్స్ మరియు లైవ్ పెయింటింగ్, ఫేస్ పెయింటింగ్, పాట్ మేకింగ్ మొదలైన 10 కంటే ఎక్కువ స్పాట్ ఈవెంట్‌లు నిర్వహించబడతాయి. యువ మనస్సులను తేలిక పరచడానికి వినోదం, ఉత్సాహం మరియు అభిరుచితో అనుసంధానం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చీఫ్ ప్యాట్రన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. శ్రీధర్, ఢ ఈ ఈ ఈ విభాగాధిపతి ఢ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ యం. నర్సింహారావు, వివిధ విభాగాల డీన్‌లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ ఢ ఫి అర్ ఓ , డాక్టర్ డి. ప్రభాకర చారి, యమ్ డి యఫ్ క్లబ్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్‌లు, డాక్టర్ పి.ఎస్.ఎస్. మూర్తి ఢ డాక్టర్ టి. శిరీష, యమ్ డి యఫ్ క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్, ఎన్. సంహిత, వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీలాస్య,రాజీ క్లబ్ స్టూడెంట్ ప్రెసిడెంట్, జి. సాయి సుమంత్, సంస్కృతి ఫెస్ట్ 100 మంది విద్యార్థి ప్రతినిధులు, కె. సాయి ధనుష్ రెడ్డి, సాయిసాత్విక్ (పోస్టర్ డిజైనర్), వైష్ణవి, డిస్కో క్లబ్ పాటు డిస్కో క్లబ్, అధ్యాపక సభ్యులు మరియు సాక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## వలస కూలీలకు అండగా నిలిచిన వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలానుసారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ బొల్లికుంటలోని ఇ.యస్.కె. మార్క్ ఇండస్ట్రీస్ ఇటుక బట్టీలో రెస్క్యూ నిర్వహించారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రం నుండి వచ్చిన వలస కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న విషయాన్ని మరియు కనీస అవసరాలు కల్పించకుండా ఉండటాన్ని న్యాయమూర్తి స్వయంగా గుర్తించి, వారికి విముక్తి కల్పించి, స్వంత రాష్ట్రమైనటువంటి ఒడిశా రాష్ట్రానికి పంపించేలా ఏర్పాట్లు చేయాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ను ఆదేశించారు. ఎనిమిది మంది వలస కార్మికులు అతి దయనీయ స్థితిలో పని చేయడాన్ని గమనించారు. వారి పని వేళలు, వారికి అందుతున్న సౌకర్యాలు, వేతనాల గురించి ఆరా తీయగా.. వారు తీవ్రమైన శ్రమ దోపిడికి గురవుతున్నట్లు వెల్లడైంది.దీంతో తక్షణమే స్పందించిన న్యాయమూర్తి, సంబంధిత అధికారులను పిలిపించి కార్మికుల పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించేలా ఆదేశించడమే కాకుండా, వారు గౌరవప్రదంగా తమ స్వంత రాష్ట్రానికి చేరుకునేలా రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. న్యాయమూర్తి చొరవతో వెట్టి చాకిరి నుండి బయటపడిన కార్మికులు, తమను ఆదుకుని స్వస్థలాలకు పంపిస్తున్నందుకు న్యాయస్థానానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవ్యవస్థ పేదలకు, బాధితులకు అండగా ఉంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద్, మామునూరు సబ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీకాంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, కార్మికులు, ఇటుక బట్టీ నిర్వాహకుడు శివకృష్ణన్, పారా లీగల్ వాలంటీర్ హనుకాంత్ పాల్గొన్నారు.అంతేకాకుండా ఇటుక బట్టి నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయాలంటూ లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు.

# చట్టాలను రక్షించుకుందాం!హక్కులను కాపాడుకుందాం.!

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర): కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలను రక్షించుకుందామని, హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను టీడబ్ల్యూజేఎఫ్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ సర్కారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసేవరకు జాతీయ కార్మిక సంఘాలతో ఐక్యంగా పోరాటం కొనసాగుతుందన్నారు. రద్దయిన 29 చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించి రెండు చట్టాలు కూడా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల కనీస వేతనాలకు సంబంధించి గురుబక్ష్ మజీథియా వేజ్ బోర్డు సిఫారసులను కేంద్రం అమలుచేయడం లేదని ఆరోపించారు. ఉన్న చట్టాన్ని కోడ్ లుగా మార్చి పాత్రికేయరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, మచ్చిక వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రాల శ్రీనివాస్, బందారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముున్సిపల్ ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు,ఇతర మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని , నాగార్జునసాగర్ రోడ్ లో శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు, మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, నందికొండ, హాలియా మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు , నల్గొండ సమీపంలో ఉన్న నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు చెప్పారు.మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రతి వార్డుకు ఒక కౌంటింగ్ టేబుల్ ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్లో బ్యారి కేడింగ్ ఇతర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ,ఓట్ల లెక్కింపు నిర్వహించే సిబ్బందికి శిక్షణను పూర్తి చేయడం జరిగిందని ,ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, ఇద్దరు సూపర్వైజర్లు ఉంటారని,ఆర్ ఓ లు ఉంటారని,ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించిన తర్వాత,రెగ్యులర్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎక్కువ వార్డులు ఉన్నచోట పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్స్ లెక్కించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదని, ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# రంజాన్ పండుగ జి.ఓ.10 కి మద్దతు



ఖమ్మం, ఫిబ్రవరి 12: మైనారిటీల సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ. నెం.10 ప్రకారం పవిత్ర రంజాన్-–2026 సందర్భంగా ఇఫ్తార్/డిన్నర్ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సయ్యద్ సాదిక్ అలీ స్వాగతించారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు.అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో జిల్లా హెడ్‌క్వార్టర్ల తో సమానంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేందుకు నిధులు ఇచ్చేలా మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని నియోజకవర్గాల్లో మండలాల సంఖ్యకు తగ్గట్టు కేటాయింపులు జరగకపోవడం వల్ల అసమానత భావన కలగవచ్చని, రాష్ట్రములోని 33 జిల్లాలు, 612 మండలాల్లో ఎక్కడా వ్యత్యాసం లేకుండా సమగ్ర అమలు జరగాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి మసీదుకు కనీసం రూ. 50 వేల ఇఫ్తార్ నిర్వహణ నిధులు, అలాగే రూ.1 లక్ష రూపాయలు మస్జీద్ మరమ్మతుల కొరకు నిధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి మస్జీద్ కు నిధులు అందించి సమ ద్రుష్టి తో చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మసీదులు, ఈద్గా స్థలాల వద్ద పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.అదనంగా, మౌజన్లు మరియు ఇమామ్‌ల గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేసి, పవిత్ర రంజాన్ పర్వదినాలు శాంతి, సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ సాదిక్ అలీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనలను సానుకూలంగా పరిగణించి తగు నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేటి కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

## తెలనున్న 4 మున్సిపాల్టీలు, ఒక కార్పొరేషన్ ల భవితవ్యం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, జిల్లాలోని 4 మున్సిపాల్టీలు, ఒక కార్పొరేషన్ ల భవితవ్యం తెలనుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు,, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34 వార్డులకు గాను 17 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18 వార్డులకు గాను 9 టేబుల్స్ ఏర్పాటు చేసి, 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గాను 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం కప్పు లో పాల్గొన్న యువకులకుఅంతర్జాతీయ స్థాయిలో అవకాశం కొరకే జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి12 ఫిబ్రవరి విజన్ ఆంధ్ర సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా చేయడమే సీఎం కప్పు ఉద్దేశమని జిల్లా కలెక్టర్, స్పోర్ట్స్ చైర్పర్సన్ హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం క్రీడాకారులను వారిలో దాగి ఉన్న ప్రతిభ పాటలను వెలికి తీయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీల నిర్వహణను చేపడుతుందని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పి. ఈ.టిల పైన ఉన్నదని చెప్పారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలలో పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు. టీం స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని చివరి అవకాశం వరకు కలుపు కోసం క్రీడాకారులు కృషి చేయాలని అన్నారు. సిద్దిపేట జిల్లా క్రీడల్లో ముందుందని క్రీడ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను తీసుకొని మరింత ప్రాక్టీస్ చేసి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సిద్దిపేట బ్రాండ్ ను కొనసాగించాలనిక్రీడాకారులకుసూచించారు. వచ్చే సంవత్సరం తప్పనిసరిగా వ్యాయామవిద్యపీరియడ్లకు ఉండేటట్టుగా చర్యలు చేపడుతున్నట్టుగా చెప్పారు. సీఎం కప్ సిద్దిపేట జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లాస్థాయి పోటీలు



నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తాను విద్యార్థి దశలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా రాణించిన విషయాన్నిగుర్తు చేశారు.జిల్లా యువజన యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య మాట్లాడుతూ ఈ పోటీలపై విస్తృత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీని జనవరి 7 నుండి జిల్లాలో నిర్వహించడం జరిగింది. పర్యవసరంగా జిల్లా వ్యాప్తంగా 17వేల మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగింది అని చెప్పారు.. ఇప్పటివరకు గ్రామ క్లస్టర్ మండల్ నియోజకవర్గ స్థాయిలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులుఅందించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి దశకు ఎంపిక చేయడం జరిగింది. వివిధ దశలలో జిల్లాలోని మండల అధికారులతో పాటు జిల్లా క్రీడాసంఘాలు,వ్యాయామవిద్యఉపాధ్యాయులసహకారంతో విజయవంతంగా పోటీలు నిర్వహించడం జరిగింది. సిద్దిపేట, గజ్వేల్, కొండపాక కేంద్రాలలో 21క్రీడాంశాలలో మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయి.ఈ జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొనే సిద్దిపేట జిల్లా జట్లకు ఎంపిక చేయడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలో విజేతలుగా నిలిచే క్రీడాకారులకు స్వర్ణ పతకానికి 25000 రజతానికి 15000 కాశ్య పతకానికి పదివేల రూపాయలుప్రభుత్వం అందజేయడం జరుగుతుంది చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు జెడ్పి సీఈవో రమేష్, డీఎస్వీడీవో హమీద్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవి నాయక్, పాఠశాలలో క్రీడా కార్యదర్శి సౌందర్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అశోక్, కార్యదర్శి హరికిషన్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పోటీల ప్రారంభసూచికంగా శాంతి కపోతాలు ఎగరవేసారు.. కాగా నేడు బాలురవిభాగంలోకబడ్డీ ,వాలీబాల్ ,కోకో, ఫుట్బాల్, హ్యాండ్ బాల్ పోటీలతో పాటు వ్యక్తిగత క్రీడా క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకుల తెలిపారు.

## బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు...

### బిజెపి ప్రభుత్వానివి డొల్ల మాటలు

### కార్మిక సమ్మె వేతనాల కోసం కాదు దేశాన్ని రక్షించడానికి చేసే పోరాటం

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) ఫిబ్రవరి 12:- కేంద్ర కార్మిక సంఘాల పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తుందని సిపిఐ రాష్ట్ర నాయకులు గుంటి వేణు, రాజన్న సిరిసిల్ల జిల్లా మిడ్ డే మీల్స్ జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద తమ నిరసనను వ్యక్తం చేసి కృష్ణ హరి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కేవలం కార్మిక వ్యతిరేకమని మాత్రమే కాదని, కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే విధానమని మండిపడ్డారు. సామాజిక భద్రతా పథకాలను కేంద్రం బలహీన పరుస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. అనేక దశాబ్దాల పోరాటం తర్వాత సాధించుకున్న 29 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో అంచు వేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు తలపెట్టిన సమ్మెకు ఊరేగింపులు ప్రదర్శనలను నిర్వహించారు కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా ఎంఈఓ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. బిజెపి ప్రభుత్వానివి డొల్ల మాటలని, బడ్జెట్లో 1,50, కోట్ల అవసరం ఉండగా కేవలం 85 వేల కోట్లు కేటాయించడం తో ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు సరిపోవడం లేదని ఆగ్రహం చెందారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 40 కోట్ల మంది కార్మికుల మనుగడతో సాగుతున్నాయన్నారు. వారి త్యాగాలు, ఆత్మ బలిదానాలతో 44 చట్టాలను తుంగలో తొక్కుతూ భారత దళారీ పాలకవర్గం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ నిరసన లో చీకట్ల సత్తెవ్వ,నాగేశ్వరి రాజేశ్వరి కొమరవ్వ లత వెంకటేష్,మహేష్ రాజు లావణ్య భాగ్య కొమరవ్వ మంజుల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఆల్‌పెట్స్ ఫ్లాగ్‌షిప్ 'క్లినిక్, బియాండ్' ప్రారంభం

**-ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు జగపతి బాబు**

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లోని తన ఫ్లాగ్‌షిప్ 'క్లినిక్, బియాండ్' సదుపాయాన్ని ప్రముఖ సినీ నటుడు జగపతి బాబు చేతుల మీదుగా ప్రారంభించి భారతదేశ పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆల్పెట్స్ ఒక కీలక మైలురాయిని నమోదు చేసిందని ఆల్పెట్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ డాక్టర్ జస్లీన్ కౌర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్పెట్స్ సహ వ్యవస్థాపకుడు ఎం.తిరుమలై తోకలసి ఆయన మాట్లాడుతూ తదుపరి తరం పశువైద్య కేంద్రంగా రూపుదిద్దుకున్న ఈ కొత్త సదుపాయం, పెద్ద ఎత్తున, వ్యవస్థీకృత విస్తరణ దిశగా ఆల్పెట్స్ అధికారిక ప్రవేశాన్ని సూచిస్తోందని అన్నారు. మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా, భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్-2, 3 నగరాల్లోకి అధునాతన, స్టాండర్డ్ పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ పట్ల బ్రాండ్ ముందుకు సాగుతోందని అన్నారు.

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (2వ ఎడిషన్) ప్రారంభించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (2వ ఎడిషన్) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డిఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడి మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు
### హనుమకొండలో కార్మిక సంఘాల ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా హనుమకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వర్గ వ్యతిరేక, రైతు వ్యతిరేక వైఖరిని ఆపాలని, నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయోజనాలను, అదేవిధంగా రైతుల ప్రయోజనాలను కాపాడాలని అన్నారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) తో ఇటీవలి వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలకు తీవ్రమైన సవాలుగా ఉన్నాయని, అందువల్ల రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం నుండి సరైన స్పష్టత, చర్యలు అవసరం అన్నారు. గ్రామీణ భారతదేశం తీవ్ర ఇబ్బందుల్లో, నిరుద్యోగంలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు, ఎంజీఎన్ ఆర్‌ఈజీఏ స్థానంలో వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) చట్టం, 2025 ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అణచివేయడమేనని, అదేవిధంగా, ఇది కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారాన్ని బదిలీ చేయడమేనని అన్నారు. ఇది ఆమోదయోగ్యం కాదని, అందువల్ల వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల అధికారాలను కేంద్రం హస్తగతం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఈ సమ్మెలో సుమారు 40 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న ఈ మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,సిపిఎం నాయకులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, ఏం చుక్కయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్,జిల్లా నాయకులు తేలూరు ఉప్పలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల నున్నా అప్పారావు, ఐఎఫ్టీయూసి నాయకులు కె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

### జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్‌లో ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉండే విధంగా మొత్తం 76 టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్

## కార్మికుల కష్టాలు కార్పొరేట్ సంస్థలు కు అమ్మేస్తున్నారు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నారేంద్ర కుమార్

జూలూరుపాడు ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టండి. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ దేశాన్ని దోచుకుంటున్న అంబానీ ఆదోని దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా జులూరు పాడు ప్రధాన రహదారిపై సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం నిర్వహించారు అనంతరం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతు, అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019 లో, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 సెప్టెంబర్ లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలందరూ వీటిని వ్యతిరేకిస్తూ పార్లమెంటును బైకాట్ చేసిన సందర్భంలో, దేశం మొత్తం కరోనా కష్టకాలంలో ఉండగా పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నారని అన్నారు. ఈ దేశ ప్రజల, కార్మికుల సంక్షేమం కంటే, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల ఫలితంగా అమలుకు పూనుకోని కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ లో నోటిఫై చేసి, 2026, ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధమవుతుందన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక హక్కులు కాల రాయబడతాయి అన్నారు. వీటిని తిప్పకొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. లేకపోతే కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహయ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా ఎల్లంకి మధు కంచర్ల రాఘవేంద్రరావు, నిమ్మటూరి లచ్చయ్య , పత్తిపాటి మహేష్ బరగడ రమేష్ గార్లపాటి బద్రి ఎస్కె బుడెన్ పాషా పసుపులేటి పవన్ ఎస్కే అన్వర్ వంశి వెంకటేష్ సురేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 5 ఏళ్లలో నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం

### పదేళ్లలో రాని నిధులు.. ఇప్పుడు మంజూరు చేశాం..
### రూ. 530 కోట్లతో తాగునీటి సరఫరా పనులకు శ్రీకారం..
### మేయర్ సుధారాణితో కలిసి పలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని, ఐదేళ్ల కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని చేసి చూపిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం బీటీ రోడ్లు సహాఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా 5వ డివిజన్ పరిధిలో రూ. 90 లక్షల వ్యయంతో మర్కాజీ స్కూల్ నుండి మంగలి వాగు బ్రిడ్జి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే, 30వ డివిజన్ చిల్డ్రన్ పార్కులో రూ. 70 లక్షలతో చేపట్టనున్న మౌలిక వసతుల కల్పన పనులకు భూమి పూజ చేశారు. నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారంనియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. “గత 10 ఏళ్లలో నియోజకవర్గానికి రాని నిధులను ప్రభుత్వం నుంచి సాధించామని,ముఖ్యంగా వాటర్ సప్లై మెరుగుపరచడం కోసం రూ. 530 కోట్ల భారీ నిధులను మంజూరు చేయించాం. త్వరలోనే పశ్చిమ పరిధిలో నీటి ఇబ్బందులు లేకుండా చేస్తాం” అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో ఎమ్మెల్యే నాయిని చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో వార్డుల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. క్వాలిటీతో కూడిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ,రావుల కోమల, డివిజన్ అధ్యక్షులు స్రవంతి,రమేష్,నాయకులు బొంత సారంగం,మాజీ కార్పొరేటర్ మాధవి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక కాలోని ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ల్యాబ్ టెక్నీషియన్ హరి లాల్ మృతి

**అతిరథ మహా రథుల నడుమ అంతిమయాత్ర**
**ఒక్కరోజు తేడాతో ఒకే కుటుంబంలో రెండు మరణాలు**
**ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు వైద్య సహకారాలు అందించిన హరి లాల్**
**తండ్రి కోల్పోయిన పసి పాపను చూసి ప్రతి ఒక్కరికీ హృదయం చెలించిపోయింది**



జూలూరుపాడు ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం మాచినేనిపేట గ్రామంలో భద్రాచలం ఖమ్మం హైవేపై రోడ్డు ప్రమాద బారిన పడి ద్విచక్ర ప్రమాదంలో గాయపడిన బేతాళ పాడు గ్రామానికి చెందిన ధరావత్ హరి లాల్ నాయక్ ఫిబ్రవరి 11 వ తేదీన మధ్యాహ్నం మృతి చెందినట్లు నిమ్స్ ఆస్పత్రి, హైదరాబాద్ వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన బేతాళ పాడు గ్రామం ప్రజలు భద్రాద్రి జిల్లా ప్రధాన ఆస్పత్రి ద్వారా బేతాళ పాడు గ్రామ ప్రజలకు వైద్య సేవలు కు తన వంతు సహాయ సహకారాలు అందించిన ల్యాబ్ టెక్నీషియన్ హరిలాల్ నాయక్ రెపో మాపో ఇంటికి తిరిగి వస్తాడు అనుకున్న ప్రజలకు ఒక్క సారి గా మరణ వార్త విని అటు గ్రామ ప్రజలు ఇటు కుటుంబ సభ్యులు కన్నీరుగా మున్నీరు అయ్యారు. ఒకే కుటుంబం పక్కపక్క ఇంట్లో ఒక్క రోజు తేడాతో రెండు మరణాల ను ఆ తండా వసూలు జీర్ణించుకోలేక పోయారు. జనవరి 16 సాయంత్రం ఐదు గంటల సమయంలో మాచినేనిపేట గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది ఘటనలో ధరావతు హరిలాల్ తీవ్ర గాయాలు పాలయ్యారు .వెంటనే స్పందించి అటుగా వచ్చిన ప్రజలు హుటా హుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. కొద్ది రోజులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని అందుకు సంబంధించిన హైద్రాబాద్ లో ప్రభుత్వ పెద్ద ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ధరావతు హరిలాల్ ఫిబ్రవరి 11 మధ్యాహ్నం చనిపోయినట్టు నిమ్స్ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. దరావతు హరిలాల్ భార్య పాప వయసు మూడు సంవత్సరాలు పాపను చూసిన ప్రతి ఒక్క హృదయం చెల్లించి పోవాల్సిందే శవాన్ని ప్రభుత్వ వాహనంలో స్వగ్రామైన బేతాళ పాడు గ్రామం టాక్య తండా కు తరలించి ఫిబ్రవరి 12 గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో భద్రాద్రి జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి సూపరిండెంట్ గుగులోతు రవికుమార్ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఏ వెంకన్న వారి సతీమణి దంత వైద్యులు ఉష ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్లు ప్రజలు అధిక సంఖ్యలో కన్నీటి వీడ్కోలు తెలుపుతూ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి -12( విజన్ ఆంధ్రా)నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారుజిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు లో పాల్గొన్న క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ క్రీడల్లో అవకాశం కొరకు అని జిల్లా కలెక్టర్ ప్రకటన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 12 ఫిబ్రవరి విజన్ ఆంధ్రగ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా చేయడమే సీఎం కప్పు ఉద్దేశమని జిల్లా కలెక్టర్, స్పోర్ట్స్ చైర్పర్సన్హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం క్రీడాకారులను వారిలో దాగి ఉన్న ప్రతిభ పాటలను వెలికి తీయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీల నిర్వహణను చేపడుతుందని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత పి. ఈ.టిల పైన ఉన్నదని చెప్పారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఏదో ఒక క్రీడలలో పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు. టీం స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని చివరి అవకాశం వరకు కలుపు కోసం క్రీడాకారులు కృషి చేయాలని అన్నారు. సిద్దిపేట జిల్లా క్రీడల్లో ముందుందని క్రీడ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను తీసుకొని మరింత ప్రాక్టీస్ చేసి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సిద్దిపేటబ్రాండ్నుకొనసాగించాలనిక్రీడాకారులకు సూచించారు. వచ్చే సంవత్సరం తప్పనిసరిగా వ్యాయామ విద్య పీరియడ్లకు ఉండేటట్టుగా చర్యలు చేపడుతున్నట్టుగా చెప్పారు. సీఎం కప్ సిద్దిపేట జిల్లా స్థాయి



క్రీడోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తాను విద్యార్థి దశలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా రాణించిన విషయాన్ని గుర్తు చేశారు జిల్లా యువజన యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య మాట్లాడుతూ ఈ పోటీలపై విస్తృత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీని జనవరి 7 నుండి జిల్లాలో నిర్వహించడం జరిగింది. పర్యవసరంగా జిల్లా వ్యాప్తంగా 17వేల మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగింది అని చెప్పారు.. ఇప్పటివరకు గ్రామ క్లస్టర్ మండల్ నియోజకవర్గ స్థాయిలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులుఅందించడం జరిగింది. ప్రతిభకనబరిచిన క్రీడాకారులను తదుపరి దశకు ఎంపిక చేయడం జరిగింది. వివిధ దశలలో జిల్లాలోని మండల అధికారులతో పాటు జిల్లా క్రీడా సంఘాలు,వ్యాయామ విద్యఉపాధ్యాయులసహకారంతోవిజయవంతంగా పోటీలు నిర్వహించడం జరిగింది. సిద్దిపేట, గజ్వేల్, కొండపాక కేంద్రాలలో 21క్రీడాంశాలలో మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయి. ఈ జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో పాల్గొనే సిద్దిపేట జిల్లాజట్లకుఎంపికచేయడంజరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలో విజేతలుగా నిలిచే క్రీడాకారులకు స్వర్ణ పతకానికి 25000 రజతానికి 15000 కాశ్య పతకానికి పదివేల రూపాయలుప్రభుత్వం అందజేయడంజరుగుతుందిచెప్పారు. ఈకార్యక్రమంలోజిల్లాలోని వివిధ శాఖల అధికారులు జెడ్పి సీఈవో రమేష్, డీఎస్సీడీవో హమీద్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవి నాయక్, పాఠశాలలో క్రీడా కార్యదర్శి సౌందర్య, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అశోక్, కార్యదర్శి హరికిషన్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పోటీలప్రారంభసూచికంగాశాంతికపోతాలుఎగరవేసారు..కాగానేడుబాలురవిభాగంలోకబడ్డీ ,వాలీబాల్ ,కోకో, ఫుట్బాల్, హ్యాండ్ బాల్ పోటీలతో పాటు వ్యక్తిగత క్రీడా క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించినట్లునిర్వాహకుల తెలిపారు

## ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన చర్యలు

### కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

కల్లూరు, ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర కల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24ఐ7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించబడ్డాయని, ×ఐ కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించబడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించబడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**టిటిడిసి ప్రాంగణం నందు 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు**

**విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవు**

**విజయం తర్వాత టపాకాయలు పేల్చరాదు**

**సంబంధిత అధికారుల అనుమతులు తీసుకున్న తర్వాత నిర్దేశించిన రోజు మాత్రమే విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలి.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో ప్రతిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం స్థానిక టిటిడిసి ప్రాంగణం నందు జరగనుండగా ప్రాంగణం పరిసర ప్రాంతాలలో 163బిఎన్ఎస్ఎస్ ( 144 సెక్షన్) అమలులో ఉందని, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగడానికి అనుమతులు లేవని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికలలో విజయం పొందిన నాయకులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతులు లేవని తెలిపారు. మరుసటి రోజు సంబంధిత అధికారుల అనుమతులు తీసుకొని నిర్దేశించిన రోజు మాత్రమే విజయోత్సవ ర్యాలీలను నిర్వహించాలని తెలిపారు. టపాకాయలు పేల్చడానికి, డీజే సౌండ్ లకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రజలందరూ నియమ నిబంధనలు పాటించి, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా సహకరించాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా " ఐ లవ్ ఆదిలాబాద్ నుండి మావల పోలీస్ స్టేషన్ వరకు" ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నట్టు, శుక్ర వారం ఉదయం నుండి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఆంక్షలు కొనసాగుతాయని ప్రజలు పట్టణంలోని అంతర్గత రోడ్లను వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సూపర్ వైజర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ ప్రక్రియపై నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అలోక్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రంలో 2 కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేసి ఒక్కొక్క కౌంటింగ్ హాల్ లో 5 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒక్కొక్క రౌండ్ కు 10 వార్డుల చొప్పున 2 రౌండ్లలో 20 వార్డుల లెక్కింపు పూర్తి చేయవలసి ఉందని, కౌంటింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థి/ అభ్యర్థి తరపున ఏజెంట్లు ఉంటారని, ప్రతి బ్యాలెట్ పేపర్ ను క్షుణ్ణంగా ఏజెంట్ల సమక్షంలో పరిశీలించి లెక్కించాలని తెలిపారు. సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ సహాయకులు విధులు నిర్వహిస్తారని, కౌంటింగ్ రోజు ఉదయం 6:30 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్, మాస్టర్ ట్రైనర్ ఊషన్న, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి పి యు ఎస్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



ములుగు ఫిబ్రవరి 12;విజన్ ఆంధ్ర ప్రతినిధిగురువారం : ములుగు జిల్లా వి ద్యా శా ఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో టిపియూఎస్ జిల్లా క్యాలెండర్ డైరీ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ అందర్నీ విద్యావంతులుగా మార్చడమే మా లక్ష్యం అని సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా అన్ని వయసుల వారికి సాధ్యమైనంత వరకు అక్షరాసరాస్యులగా తయారయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాంకుడోతు జ్యోతి, జనరల్ సెక్రెటరీ గోనే రవీందర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్లగొండ పద్మాకర్ రెడ్డి టిపియూఎస్ క్రియాశీల సభ్యులు రాజిరెడ్డి ,బాణాల సుధాకర్ ఎడ్ల సంపత్ ,ఆర్ కృష్ణమూర్తి,గొల్ల కుమార్,ఉల్లాల రాజేందర్, శ్యామ్, భాస్కర్ రెడ్డి సిఆర్పిలు పాల్గొనడం జరిగింది.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి




సూర్యాపేట ఫిబ్రవరి 12:(విజన్ ఆంధ్ర)13వ తేదీన నిర్వహించనున్న పురపాలక సంస్థల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఓట్లు లెక్కింపు ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లు లెక్కింపు కేంద్రంలో అనుసరించాల్సిన నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, టేబుల్‌వైజ్ కౌంటింగ్ విధానం, బ్యాలెట్ పేపర్లు వేరు చేయుట, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు విధానం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యే సరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి, సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని, తదుపరి పరిశీలకుల అనుమతితో విజేతలను ప్రకటించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఉదయం 7 గంటల వరకు లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతి పొందిన వ్యక్తులకే ప్రవేశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు సిబ్బంది సమయానికి కేంద్రాలకు హాజరై తమ విధులను బాధ్యతా యుతంగా నిర్వర్తించాలని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జనరల్ అబ్జర్వర్ పాండా దాస్ మాట్లాడుతూ కౌంటింగ్ ను చాలా పకడ్బందీగా నిర్వహించాలని, వ్యాలిడిటీ, ఇన్ వ్యాలిడిటీ ఓట్ల గురించి ఆర్వోలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఒకసారి ఒక ఓటును రైట్, రాంగ్ గా నిర్ధారించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి నిర్ణయాన్ని మార్చుకోకూడదని, కౌంటింగ్ సిబ్బంది అందరూ సకాలంలో హాజరుకావాలని అన్నారు. ఈ శిక్షణ సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సూర్యాపేట,కోదాడ, హుజూర్నగర్ ఆర్డీవోలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్లు,తాసిల్దారులు,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన వామ పక్షాలు ప్రజా సంఘాలు




జూలూరుపాడు ఫిబ్రవరి విజన్ ఆంధ్ర 13 నిన్న జూలూరుపాడు లో జరిగిన రాస్తారోకో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జూలూరుపాడు మండల కేంద్రంలో వామపక్ష ప్రజా సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమ దృశ్యం . కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన ప్రజా పందా జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు జాటోతు కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మాలోతు మంగీ లాల్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టాన్ని. వి బి జి రాంజీ చట్టాన్ని నూతన విత్తన సవరణ చట్టాన్ని ఎల్ఐసి లొ 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల కార్మికుల పట్ల వారు అనుసరిస్తున్న తీరు సరైనది కాదని వారు అన్నారు కార్మికుల కనీస వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఈ దేశంలో నెలకొని ఉందని వారు అన్నారు 1957 ఇండియన్ లేబర్ కార్పొరేషన్ సిఫార్సులు 1992 నాటి రాష్ట్ర కోస్ బ్రెడ్ కేసు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను తిలోదకాలిచరనీ ఈ సందర్భంగా వారు ప్రభుత్వాలను దుయ్యబట్టారు ఈ కోడ్ కనీస వేతన నిర్వచనమే లేదు వేతనాలు ఎలా నిర్ణయిస్తారో చెప్పలేదు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేషనల్ ఫ్లోర్ లెవెల్ వేతనం రోజుకు 178 రూపాయలు నెల వేతనం 4628 లకు తక్కువ కాకుండా ఏ రాష్ట్రంలో కార్మికుడు వేతనాలు పొందే అవకాశం లేదు అంటున్నారు ఇది ఎంతవరకు సరైనది. కేంద్ర ప్రభుత్వం ఈ వేతనలతోని సగటు కార్మికుడు జీవించగలడా కనీస వేతన చట్టం ప్రకారంగా సగటు కార్మికుడికి 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు ఉపసంహరించుకునే లా చర్యలు చేపట్టాలని లేనియెడల అన్ని వర్గాల ప్రజానీకం తో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా మండల కార్యదర్శి బానోతు ధర్మ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి రమేష్ సి ఐ టి యు ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు పి ఝాన్సీ టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు యదులపురం గోపాలరావు జిల్లా నాయకులు రాయలసీదు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ మండల అధ్యక్షులు నాగులు మండల కార్యదర్శి బి ధర్మంత్రావు తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కనకరత్నం సిఐటియు మండల కార్యదర్శి బోడ అభిమిత్ర అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం తోటకూరి నరేష్ జిల్లా నాయకులు బైరు వెంకన్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ మధు వై నాగుల్ మీరా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రరావు మైదాన గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు మధు లక్ష్మయ్య గార్లపాటి ఎంకటి సామ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంది -ఎస్పీ ఎం రాజెష్ చంద్ర




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజెష్ చంద్ర తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల నియమావళి అమలులోనే ఉంది ,ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజెష్ చంద్ర తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తుతో పాటు క్యూ.ఆర్.టి (క్యూ ఆర్ టి ), డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీములను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఫలితాల వెల్లడి అనంతరం శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు ఏర్పాటు చేయడం బాణసంచా కాల్చడంపై పూర్తి నిషేధం అని ఎస్పీ స్పష్టం చేశారు. ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి పొంది, వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఇంకా అమలులోనే ఉన్నందున, గెలిచిన అభ్యర్థులు వారి అనుచరులు సంయమనం పాటించాలని, ప్రజలందరూ ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరిస్తూ జిల్లాలో శాంతి సామరస్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపునకు హాజరు అయే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్,ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని ఎస్పీ కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్, ఫిబ్రవరి 12,(విజన్ ఆంధ్రా); మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొననున్న సిబ్బందికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వారీగా కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. సమయపాలన అత్యంత ముఖ్యమని, సిబ్బంది నిర్ణీత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు హాజరుకావాలని ఆదేశించారు. అన్ని నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ, పారదర్శకంగా వేగవంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు వీరారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో పోలింగ్ విజయవంతంగా నిర్వహించినందుకు సిబ్బందిని అభినందించారు. అదే క్రమశిక్షణతో ఓట్ల లెక్కింపును కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అనంతరం కౌంటింగ్ హాలుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సి. ఎం.కప్ పోటీలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):గ్రామీణ స్థాయిలో దాగివున్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం సి. ఎం. కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల (బాలికలు)లో చేపట్టిన జిల్లా స్థాయి పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సి. ఎం. కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని, క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సీపీ ఆహ్వానించిన ఆలయ ప్రధాన అర్చకులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పాలకుర్తి సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి వెంకట రాజేశ్వర శర్మ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు గురువారం సిపి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతతో పాటు, బ్రహ్మోత్సవాలు సమయంలో జరిగే కార్యక్రమాలను ప్రధాన పూజారి సిపికి వివరించారు.

## కులం పేరుతో దూషణ, దాడి చేసిన నిందితులకు జైలు, జరిమాన - ఎస్పీ ఎం రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డ ముగ్గురు నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష, బాధితుడికి న్యాయం జరిగిందని ఎస్పీ ఎం రాజచంద్ర తెలిపారు. కులం పేరుతో దూషిస్తే జైలు గోడలు లెక్కపెట్టాల్సిందే! హెచ్చరించారు. నేరం చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన నిజాంసాగర్ పోలీసులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారుపిర్యాదిదారుడు కేతావత్ పరుశురాం (27), అయ్యపల్లి తండా వాసి, ప్రస్తుతం పిప్పిరియగడి తండాలో నివసిస్తున్నాడు. అసన్ పల్లి శివారులోని 1 ఎకరం 20 గుంటల భూమిని కురుమ భూమయ్య వద్ద కొనుగోలు చేసి, కొంత డబ్బులు చెల్లించి, మిగిలిన మొత్తాన్ని పట్టా అనంతరం చెల్లిస్తానని ఒప్పందం చేసుకున్నాడు. ఈ విషయమై 16-07-2021 ఉదయం పిప్పిరియగడి తండా పెద్దమనిషి పిలుపుతో పిర్యాదిదారుడు తన మామతో కలిసి వెళ్లగా, అక్కడ భూమి అమ్మిన కురుమ భూమయ్య అల్లుడు బోయిన ప్రవీణ్ కుమార్‌తో పాటు మొతుకుల



సంగమేశ్వర్ గౌడ్, కురుమ భద్రయ్యలు కలిసి "డబ్బులు వద్దు, మా భూమి మాకు కావాలి" అంటూ పిర్యాదిదారుడిని కులం పేరుతో దూషించి, "నువ్వు ఏ ఊరి వాడివి?" అంటూ బెదిరించి, చేతులతో, చెప్పులతో దాడి చేశారు. ఈ విషయమై ఫిర్యాదుదారుడు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయములో కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, చుట్టుపక్కల వారిని విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నిందితులైన ఎ-1: మొతుకుల సంగమేశ్వర్ గౌడ్ తండ్రి: రామ గౌడ్ ,ఎ-2: బోయిని ప్రవీణ్ తండ్రి సాయిలుఎ-3 : కురుమ భద్రయ్య తండ్రి లక్ష్మయ్య లను అరెస్టు చేసి, తదుపరి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం, కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు నేరం రుజువవడంతో, నిజామాబాద్ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ (ఎస్సీ/ ఎస్టీ కోర్ట్) టి. శ్రీనివాస్ నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఈ కేసులో పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ ఆర్. దయాకర్ గౌడ్ ను, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి నిజాంసాగర్ ఎస్‌హెచ్‌ఓ సయ్యద్ అహ్మద్, డీఎస్పీ వి. జైపాల్ రెడ్డి, ప్రస్తుత బాన్సువాడ డీఎస్పీ బి. విఠల్ రెడ్డి, నిజాంసాగర్ ఎస్‌హెచ్‌ఓ శివకుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్, సీడీఓ వసీం ను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

**పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), ఫిబ్రవరి - 12మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.

## మధురమైన పాటలతో అలరించిన మిమిక్రీ అశోక్




హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారంతో సేవ్ ఉర్దూ ఆర్గనైజేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రవీంద్రభారతి మొదటి అంతస్తు, కాన్ఫరెన్స్ హాల్ లో ఆపాత మధుర గాయకులు మొహమ్మద్ రఫీ, ముఖేష్, కిషోర్ కుమార్ లను స్మరించుకుంటూ వారి పాటలతో ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారంనాడు నిర్వహించిన ఈ హిందీ సినీ సంగీత విభావరి కార్యక్రమంలో గత 30 సంవత్సరాలుగా తన మిమిక్రీతో ఎన్నో వేల కార్యక్రమాలలో ప్రేక్షకులను అలరిస్తూ వారి ఆదరాభిమానాలను చూరగొంటున్న నగరానికి చెందిన ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు "మిమిక్రీ అశోక్" తన మధురమైన గళంతో ఎంతో సుమధురంగా హిందీ హిట్ పాటలను అద్భుతంగా పాడి ప్రేక్షకులను అలరించారు, వారి శుభాభినందనలు అందుకున్నారు. ఈ ఆపాత మధుర గీతాల కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు శ్రవణానందకరంగా, మధురంగా హిందీ హిట్ పాటలను పాడి ఆహుతులను అలరించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన రాజాపూర్ పాఠశాల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించింది జిల్లా యువజన క్రీడల అధికారి సీతారామ్**




కొల్లాపూర్ ఫిబ్రవరి 12 : (విజన్ ఆంధ్ర)నాగర్ కర్నూలు జిల్లా కోడేర్ మండలం రాజాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఆత్యపత్య క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. గురువారం కల్వకుర్తిలో నిర్వహించిన ఈ పోటీలలో రాజాపూర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు చింటు, చరణ్, నాగరాజు, కళ్యాణి, చందన, లు ఫిబ్రవరి 18వ తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించబడనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో వీరు పాల్గొననున్నారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. సందర్భంగా వాళు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాజాపూర్ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అంబరాన్ని అంటిన గౌతమ్ మోడల్ స్కూల్ "దశాబ్ది దివస్" వేడుకలు



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దుతున్న "గౌతమ్ మోడల్ స్కూల్'', జియాగూడ బ్రాంచ్, హైదరాబాద్, గత పది సంవత్సరాలుగా ఉన్నతమైన ప్రమాణాలతో విద్యార్థులకు విద్యను అందిస్తూ తమ దశాబ్దపు శ్రేష్ఠతను జరుపుకోవడంలో భాగంగా స్కూల్ "దశాబ్ది దివస్" వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుంది. బుధవారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని లలిత కళాతరుణంలో ఏర్పాటు చేసిన ఈ "దశాబ్ది దివస్" కార్యక్రమంలో నేత్రపర్వంగా గౌతమ్ మోడల్ స్కూల్ లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి ఆకట్టుకున్నాయి. ఈ దశాబ్దపు శ్రేష్ఠత ఉత్సవాల కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్, బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించి, చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలను తిలకించి శుభాభినందనలు, శుభాకాంక్షలను అందజేశారు. అంబరాన్ని అంటిన ఈ "దశాబ్ది దివస్" కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ జియాగూడ బ్రాంచ్ స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపల్ తమ స్కూల్ టీచింగ్, నాన్స్ టీచింగ్ స్టాఫ్ ను, ఉత్తమ విద్యార్థినీ విద్యార్థులను అలాగే, ఈ కార్యక్రమంలో నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన అలరించిన చిన్నారులను అభినందించి, ప్రశంశించి వారికి ప్రశంశా పత్రాలను, మొమెంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు.




## "మై మసాలా" రెస్టారెంట్ ప్రారంభం




హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : నోరూరించే ఇండియన్, చైనీస్, మొఘలాయి, కాంటినెంటల్, అరేబియన్, కబాబ్స్,తందూర్ వెజ అండ్ నాన్ వెజ్ డిషెస్ ను సర్వ్ చేయడానికి నగరంలోని లకిడీకాపూల్ లో మెహఫిల్ గ్రూప్ కి చెందిన "మై మసాలా" రెస్టారెంట్, కేఫ్ అండ్ బాంక్వెట్ హాల్ ఘనంగా ప్రారంభమైంది. బుధవారంనాడు నూతనంగా ఏర్పాటు చేసిన ఈ "మై మసాలా" రెస్టారెంట్, కేఫ్ అండ్ బాంక్వెట్ హాల్, మొదటి బ్రాంచ్ ను అడిషనల్ డీజీపీ సిఐడి హైదరాబాద్ ఎన్.ఎస్. మోహన్ రాజా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మై మసాలా నిర్వాహకులు మాట్లాడుతూ, బెస్ట్ క్వాలిటీ,టేస్టీ ఫుడ్ ను మంచి హైజీనిక్ కండిషన్స్ లో తయారుచేసి ఆహ్లాదకరమైన అంబియన్స్ లో సర్వ్ చేయడం తమ ప్రత్యేకత అని తెలుపుతూ, హైదరాబాద్ లో మరిన్ని బ్రాంచ్ లను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో... ఈనెల 14న నీట్, ఐఐటీ , సి. ఓ.ఈ. లకు ప్రత్యేక శిక్షణ కొరకై రాత పరీక్ష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి, అదిలాబాద్ షేక్. కలీమ్ అహ్మెద్ మరియు తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాలయాల సంస్థ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త కెప్టెన్, సలీముద్దీన్ నుండి వెలువడిన ప్రకటన ప్రకారము తేది: 14-02-2026 శనివారము రోజున ఉదయం 10:00 గం. లకు బంగారిగూడ అదిలాబాద్ లో మైనార్టీ గురుకుల విద్యాలయం బాలికల నందు నీట్ శిక్షణ కొరకు మరియు చించోలి ఎక్స్ రోడ్, ఆర్టీవో ఆఫీసు నిర్మల్ వెనుకల గల మైనార్టీ గురుకుల విద్యాలయం బాలుర 2 ఐఐటీ , సి ఓ ఈ కొరకు రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో ఎంపికైన విద్యార్థులకు రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ తో పాటు నీట్ మరియ ఐఐటీ లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. కావున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇట్టి అవకాశమును వినియోగించుకోవాలి. నోట్ :- 14-02-2026 శనివారం రోజు పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు 1 గం. ముందు హాల్ టికెట్ తో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.

విద్యార్థులకు మరియు తల్లి దండ్రులకు సలహాలు మరియు సూచనలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ లను సంప్రదించగలరు అని.. 9948936602, 9553719316, 7396220768 జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి షేక్ ఖలీం తెలిపారు.

## జైనథ్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో... ప్రగతి కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



జైనథ్ , ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత, సాధికారత లక్ష్యంగా 'ప్రగతి' కార్యక్రమాన్ని గురువారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. దేశంలోని ప్రముఖ టెలికాం మౌలిక వసతుల సంస్థ ఇండస్ టవర్స్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా, పింకిషే ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, విద్యపై పెట్టే పెట్టుబడి సమాజ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు. రుతుక్రమంపై ఉన్న అపోహలను తొలగించి కిశోర బాలికలు, మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు అవసరమని పేర్కొన్నారు. 'ప్రగతి' కార్యక్రమాన్ని జిల్లాలో నిబద్ధతతో అమలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుపై దృష్టి సారించి ఐఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో అవకాశాలు సాధించాలని సూచించారు. ఇండస్ టవర్స్ ప్రతినిధి అరుణ్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు తమ సంస్థ కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచడం ద్వారా మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ కు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించి, ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, సంతోష్ రామ్, సీసీఈఓ అరుణ్, పింకిషే ఫౌండేషన్ ప్రతినిధులు శాతిని గుప్తా, అరుణ్ గుప్తా, జైనథ్ సర్పంచ్ మమత, ప్రత్యూష, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడిన గజదొంగ అరెస్టు

**11.4 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం**
**ఒక స్కూటీ రికవరీ**
**ఉట్నూర్ మండలంలో ఏడు కేసులు ఛేదించిన పోలీసులు**
**మంచిర్యాల స్కూటీ దొంగతనంలోనూ నిందితుడి ప్రమేయం వెలుగు**
**సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేసిన జిల్లా ఎస్పీ.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలను వెల్లడిస్తూ,ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న రాత్రి దొంగతనాల 7 కేసులను ఛేదిస్తూ పోలీసులు గజదొంగను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు టేకం రామారావు ఏ తుకారం (40), తండ్రి ఆనందరావు, నాగాపూర్ గ్రామం, ధంతనపల్లి గ్రామపంచాయితీ, ఉట్నూర్ మండలానికి చెందినవాడని తెలిపారు. ఇప్పటివరకు నిందితుడిపై మొత్తం 36 కేసులు నమోదై ఉండగా, కరీంనగర్ మరియు సిద్దిపేట్ ప్రాంతాల్లో దొంగతనాలు చేసినందుకు గతంలో రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించి జనవరి నెల 6న విడుదలైన అనంతరం మళ్లీ ఉట్నూర్ మండలంలో వరుసగా ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఉట్నూర్ మండల పరిధిలో క్రైమ్ నెంబర్లు 12/26, 15/26, 16/26, 17/26, 21/26, 29/26, 31/26గా మొత్తం ఏడు రాత్రి దొంగతన కేసులు నమోదయ్యాయి. గత నెల 6న విడుదలైన క్షణం నుండి మంచిర్యాలలో స్కూటీ దొంగతనం చేసి ఉట్నూరుకు వచ్చి, ఊరు శివారులో పాడుబడ్డ ఇళ్లలో, నిర్మాణం జరుగుతున్న ఇళ్లలో నివాసం ఉంటూ, రాత్రి సమయాలలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈరోజు ఉదయం దొంగిలించిన బంగారం, వెండి సామాగ్రితో మంచిర్యాల వైపు పారిపోతుండగా కొత్తగూడ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి నిందితుడిని పట్టుకున్నట్లు ఎస్పీ వివరించారు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులపై పూర్తి వివరాలను తెలియజేస్తూ జిల్లా ఎస్పీ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు:

3 వెండి కడియాలు -- 7 తులాలు
1 బంగారు హారం -- 5 తులాలు
6 బంగారు ఉంగరాలు -- 2.4 తులాలు
2 జతల బంగారు కమ్మలు -- 1 తులం
1 జత బంగారు మాటీలు -- 0.5 తులం
1 బంగారు చైన్ -- 2.5 తులాలు
2 జతల వెండి పట్టీలు -- 13 తులాలు

మొత్తం 11.4 తులాల బంగారం మరియు 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలని, గ్రామాలలో పట్టణాలలో వీధులలో ప్రత్యేకంగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న సమయంలో దొంగతనాలు జరగకుండా ఉంటాయని, ఒకవేళ జరిగినప్పుడు వాటిని చేదించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పట్టణంలో జిల్లా పోలీస్ శాఖ వివిధ రకాల స్వచ్ఛంద సంస్థల ద్వారా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. దొంగతనం జరిగిన ప్రదేశంలో క్లూస్ టీం, (డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ యూనిట్) వచ్చేంతవరకు సంఘటన స్థలం యజమానులు, కుటుంబ సభ్యులు, మిత్రులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన క్లూస్ టీం వ్యవస్థ విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. దొంగతనాలను అరికట్టడానికి ఊర్లకు వెళ్లే సమయంలో యజమానులు ప్రజలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ని సంప్రదించి తమ వివరాలను పొందుపరచాలని రాత్రి పెట్రోలింగ్ సమయాల్లో పోలీసులు సంచరిస్తూ అప్రమత్తతో ఉంటారని తెలిపారు. పెద్ద పెద్ద తాళాలు బయటకు కనిపించే విధంగా వేసి, దొంగలకు అవకాశాలు ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్, ఎస్సై గుంపుల విజయ్ మరియు పోలీస్ సిబ్బంది ఆర్ శ్యామ్ రావు, బి నరేష్, ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియను సంబంధిత అధికారులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది . ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ అనేది చాలా కీలకమైనదన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ననుసరించి ప్రాథమిక మరియు వివరనాత్మ కౌంటింగ్ నిర్వహించాలని , రూల్ 56 ప్రకారం మొదటగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించాలని తెలిపారు. యాక్ట్ 212 ప్రకారం సిక్రేసి మెయింటెనెన్స్ యాక్టు చదివి మరియు కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి బ్యాలెట్ పేపర్ కౌంటింగ్ ఏజెంట్స్ కు చూపించి సక్రమంగా దానికి సంబంధించిన పీజియాన్ సీల్ ట్రే లో వేయాలని ముఖ్యంగా చాలా పారదర్శకంగా , బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. కౌంటింగ్ సిబ్బందికి తగు ముఖ్యమైన సూచనలు , సలహాలు జారీ చేశారు. కౌంటింగ్ లో ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక ప్రకారం సక్రమంగా కౌంటింగ్ చేసి ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేటి కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు ఫిబ్రవరి 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోనేడు జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపల్ పరిధిలోని డిగ్రీ కళాశాల లో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 09 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు,హామీ18 మంది కౌంటింగ్ సహాయకులు, రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డులకు గాను 07 టేబుల్స్ ఏర్పాటు చేసి 3 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :గోపాల్పేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. సన్నబియ్యంతో వండిన అన్నంతో పాటు, పప్పు కూరగాయలను, రాగిజావను ఆయన చూశారు. విద్యార్థులకు తయారుచేసే భోజనం పట్ల అశ్రద్ధ వహించరాదని ఎప్పటికప్పుడు తాజా కూరగాయలతో నాణ్యవంతమైన భోజనాన్ని మెనూ ప్రకారం వట్టించాలని ఆయన అధికారులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మార్పులను తీసుకువచ్చిందని విద్యా వ్యవస్థను బలోపేతం చేసి తెలంగాణకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ముందుకెళుతున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కందనూలు నిరంజన్ కు అరుదైన గౌరవం

### సేవారంగంలో జాతీయ స్థాయి పురస్కారం

### వివిధ రంగాల్లో ఆయన సేవలకు గాను

### మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వివిధ రంగాలలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుతో సత్కరించారు. వికలాంగులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన కందనూలు నిరంజన్ కు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు తో ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్, ప్రముఖ సినీ నటులు శ్రీనివాస్ చేతుల మీదుగా మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా కందనూలు నిరంజన్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు దక్కడం గర్వంగా ఉందని తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడంతో ఆనందంగా ఉంది అని భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మున్నా రాష్ట్ర అధ్యక్షులు నయీమ్, కాంగ్రెస్ నాయకురాలు వీరబోయిన రజిత, మన ఫౌండేషన్ అధినేత ఎస్. కావేరి, మరియు ప్రముఖ సినీ నటులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



గద్వాల ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర)బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో అక్కడ గురువారం కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్లకు లెక్కింపు ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఈనెల 13న లెక్కింపు సందర్భంగా సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకొని రిపోర్టు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూము తెరిచాక బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ హాల్స్ లోకి తీసుకెళ్లి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కౌంటింగ్ చేసిన అనుభవం ఉన్న సిబ్బందినే ప్రస్తుతం తీసుకున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించి అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు చేపట్టాలన్నారు. వార్డుల వారీగా ఆయా పోలింగ్ స్టేషన్ల బ్యాలెట్ బాక్స్ లను నిర్దేశించిన టేబుల్ వద్ద ఓపెన్ చేసి ఆయా అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 25 బ్యాలెట్ పేపర్ల చొప్పున కట్టలు కట్టి ఉంచాలన్నారు. తిరస్కరించబడిన బ్యాలెట్ పేపర్ల విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా అభ్యర్థులు రీకౌంటింగ్ కోరితే నిబంధనలను అనుసరించి రిటర్నింగ్ అధికారులు తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సీసీ కెమెరాల నిఘాలో జరుగుతుందని ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా జాగ్రత్తగా లెక్కింపు చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా వార్డు స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లను నిబంధనలను అనుసరించి కౌంటింగ్ హాల్స్ లోకి అనుమతించాలని, వారికి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన పోలీసు బందోబస్తు నియమిస్తామని, అధికారులు కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కౌంటింగ్ హాల్స్ లో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శిక్షకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రవేశం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేసి 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి






ములుగు ఫిబ్రవరి 12;విజన్ ఆంధ్ర ప్రతినిధి గురువారం ఏ ఐ టి యు, సి సిఐటియు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు సమావేశ0.లో జంపాల రవీందర్ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక వర్గానికి ఉపయోగపడే 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని మతోన్మాద బిజెపి ఫాసిస్ట్ ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు లేబర్ కోర్టులుగా కుదించగా కార్మిక వర్గం రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడుతున్న దృష్ట్యా కనీస వేతనాలు అడిగే పరిస్థితి , ఉద్యోగ భద్రత, సమ్మె చేసే హక్కు కోల్పోవలసి వస్తుందని కనుక లేబర్ కోడ్స్ అన్నిటిని వెంటనే రద్దుచేసి 29 కార్మిక చట్టం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలి, సెంట్రలైజర్ కిచెన్ విధానం రద్దు చేయాలి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, సివిల్ సప్లై హమాలీ కార్మిక వర్గాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని మునిసిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని అసంఘటిత రంగ కార్మిక సంఘాలైన అమాలి తదితర గ్రామీణ కార్మికులను సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఇవన్నీ అమలు జరిగే వరకూ సమరశీల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాష, తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా కార్యదర్శి పల్లెబోయిన స్వామి, అధ్యక్షులు బానోత్ నరసింహ, ఎం సి పి ఐ యు రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య , న్యూ డెమోక్రసీ నాయకులు బొమ్మిడి సాంబయ్య, ఏఐటియుసి నాయకులు మొలుగూరి రాంబాబు, ముత్యాల రాజు, కొక్కుల రాజేందర్,
తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి


### ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్. ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి శుక్రవారం ఉదయం 8 గంటల నుండి ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అథారిటీ వనపర్తి, అమర్చింత, ఆత్మకూరు, కొత్తకోట, పెబ్బేర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వనపర్తి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఏ మున్సిపాలిటీకి అదే మున్సిపాలిటీ పరిధిలో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వనపర్తి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సింగాయ పల్లి. పెబ్బేరు : ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల జాతీయ రహదారి పక్కన,కొత్తకోట : ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆత్మకూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత: జిల్లా పరిషత్ హైస్కూల్ అమరచింత లో లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు అంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయి మధ్యాహ్నం వరకు అన్ని ఫలితాలు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లెక్కింపు కేంద్రాల్లో ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని, గుర్తింపు కార్డు లేని వ్యక్తులకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేదని తెలియజేశారు. ఎన్నికల అభ్యర్థితో పాటు ఒక ఏజెంట్ ను మాత్రమే లెక్కింపు కేంద్రంలోనికి అనుమతించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం , డీఎస్పీ వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## 14 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు: జిల్లా కలెక్టర్ మను చౌదరి



మల్కాజిగిరి ,ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలో ఓట్ల లెక్కింపు కోసం అలియా బాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మజీద్పూర్ లోని శ్రీ టి చైతన్య హై స్కూల్ లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి సంబంధిం చిన జగ్గం గూడాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో, ఎల్లంపేట్ మున్సిపాలిటికి సంబంధించి బైబిల్ కాలేజీ లలో 14 టేబుళ్లతో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లతో కలిపి మొత్తం 153 సిబ్బందితో ఉదయం 8 గంటల నుండి మొదలు పెట్టి ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు మధ్య జరుగు తుందన్నారు. ప్రజల ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, ముందస్తు భద్రతలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలలో 500 రేడియస్ లోపల ఐదుగురికి మించి గుమి గూడరాదని, నిబంధనలు అతిక్రమించినట్లయితే చట్ట రీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

# దోమకొండ మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివరాం మందిర్ ఆలయం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి12 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఏడు నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు చుట్టూ ప్రాంతాల ప్రజలు వేలాదిగా తరలివస్తారు. దోమకొండలో 12 తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి మహా సందర్భంగా దోమకొండలో వెలిసిన శివరాం మందిర్ ఆలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. రథోత్సవాలు, చక్కర తీర్థం, దోమకొండ కోట లోని పురాతన మహాదేవుని ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శివరాత్రి న భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. కోటలో సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ముందస్తుగా ఈ ఉత్సవాల కోసం అదనపు బస్సు సౌకర్యాలతో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.

# నంది హిల్స్ లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :కాలనిలో పలు సమస్యలు గుర్తింపు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ 30 వ వార్డులో మార్నింగ్ వాక్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి నడక సాగించారు. నంది హిల్స్ పార్కులో నిర్మిస్తున్న సామూహిక భవన నిర్మాణ పనులను పరిశీలించారు. టిఎంఆర్ స్విమ్మింగ్ పూల్ ప్రాంతంలోని రోడ్ల వెంట నడక సాగించిన ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటు, మురికి కాలువలను నిర్మాణం లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వనపర్తి లో రాజకీయాలకి అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పట్టణాభివృద్ధిలో రాజకీయాలు ఒక చిన్న భాగమే తప్ప అభివృద్ధికి ఆటంకాలు కాకూడదన్న సంకల్పంతో ముందుకెళుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు స్థానిక పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపు

### ఉన్నత చదువులతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, మానసికోల్లాసం తో పాటు, దేహదారుఢ్యం సమకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్పేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం క్రికెట్ క్రీడా పోటీలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు ఎంతో ప్రాధాన్యత నిస్తోందని, క్రీడాకారులు ఈ సదా వకాశాన్ని వినియోగించుకుని గొప్ప క్రీడాకారులుగా పేరు తెచ్చుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 80 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే జింకను, 60 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తే పులి వేటాడి చంపుకుని తింటుందని జింక భయంతో వెనకకు చూస్తూ పరిగెత్తుతుండడంతో పులి సులభంగా జింకను పట్టుకుంటుందని విద్యార్థులు కూడా వారి లక్ష్యాన్ని నిర్ధారించుకొని ప్రత్యర్థులు ఎంత సమర్థులైన మీరు కూడా పులిలా లక్ష్యాన్ని చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఓట్ల లెక్కింపునకు భారీ బందోబస్తు

### జిల్లా ఎస్పీ సునీతారెడ్డి

### పియు వద్ద163 బిఎన్ఎస్ అమలు

### విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భారీ భద్రతా ఏర్పాట్లు అమల్లో ఉన్నట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేరు, మున్సిపాలిటిలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద 850 మంది పోలీసుఅధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన మూడంచల భారీ భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించేందుకు అనుమతి లేదని, సంబంధిత అధికారులు నిర్దేశించే తేదీల్లో మాత్రమే విజయోత్సవాలు జరుపుకోవాలి లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, కౌంటింగ్ కేంద్రాల వెలుపల 163 బి.ఎన్.ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీంలు, డాగ్ స్క్వాడ్ టీమ్స్, బాంబు డిస్పోసల్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచామని. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎస్పీ గారు ప్రజలకు, అభ్యర్థులకు, గెలిచిన వారిని ఉద్దేశించి ముఖ్య సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలి. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, టపాకాయలు కాల్చటం, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధం జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలు అల్లర్లు సృష్టించే వారిని, నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించే వారిపై రిమాండ్ లోకి తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించుట కొరకు సంబంధిత అధికారుల ఉత్తర్వుల మేరకు వారు నిర్దేశించిన తేదీల్లో మాత్రమే జరుపుకోవాలి. ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, అలాగే, ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరిన్ని పడకలు ఏర్పాటు చేయాలి

ప్రతి గర్భిణీకి టీఫా తప్పనిసరి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జిల్లా ప్రతినిధి 12 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి అయితేనే సిజేరియన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్య బృందానికి సూచించారు. కరీంనగర్ మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. గైనకాలజిస్టులు, అనస్తీసియా, పిల్లల వైద్యులు, రేడియాలజిస్టులు తదితరులతో సమావేశం ఏర్పాటు చేశారు. గర్భిణీలు, పిల్లల వార్డును సందర్శించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కువ సంఖ్యలో సాధారణ ప్రసవాలు జరగడం విశేషమని అన్నారు. ఆదిలాబాద్ తర్వాత జిల్లాలోని పిహెచ్సిల్లో ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అదేవిధంగా మాత శిశు సంరక్షణ కేంద్రంలో డెలివరీల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు. అయితే సాధ్యమైన మేర సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణికి ముందు నుంచే సాధారణ ప్రసవం ఆవశ్యకతను ఏఎన్ఎం, ఆశా వర్కర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. శుక్రవారం సభలకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది హాజరై సాధారణ ప్రసవం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి గర్భిణీకి టీఫా స్కాన్ తప్పనిసరి అని తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరొక టీఫా మిషన్ తెప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు కేంద్రంలో అవసరమైన వైద్య పరికరాల జాబితా సమర్పించాలని, వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరిన్ని పడకలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆర్ఎంవో నవీనా, ప్రోగ్రాం అధికారి సనా, వివిధ విభాగాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి,

ఎన్నికల నిబంధనలకు లోబడే ఓట్ల లెక్కింపు,
3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల లెక్కింపు,
అత్యంత పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టాలి
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 12 జిల్లాలో నిర్వహించనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నైస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, వార్డు వారీగా ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు హాజరు కాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరవాలని తెలిపారు. ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా తయారు చేసి, లెక్కించాలన్నారు. చెల్లిన ఓట్లను మాత్రమే సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి, పారదర్శకంగా సాగాలని ఆదేశించారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి, ప్రతి టేబుల్‌కు ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది కౌంటింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల చొప్పున లెక్కింపు జరిపి, మొత్తం 3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తిలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 మంది అధికారులు, కొల్లాపూర్‌లో 7 టేబుళ్లు ఏర్పాటు చేసి 21 మంది అధికారులు కౌంటింగ్ ప్రక్రియనునిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మొత్తం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మూడంచెల భద్రత కల్పించడం, స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూములను కూడా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించినట్లు చెప్పారు. అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగానిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్నాయక్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర)శుక్రవారం నాడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు లైటర్ ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12( విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిష్పాక్షికంగా ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపర్వైజర్ ఒక అసిస్టెంట్ ఒక మైక్రో ఆబ్జర్వర్‌ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి ఓట్ల లెక్కింపు విధానం అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని తాగునీరు పారిశుద్ధ్య సదుపాయాలు వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూకౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్లు మరియు అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163-బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పారదర్శకంగా నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న ఓరుగంటి వెంకటేశ్వర్లు




హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాలలో విశిష్ట సేవలందిస్తూ తనదైన ముద్ర వేస్తున్న ప్రముఖ ఐటీ ప్రొఫెషనల్, విద్యా సంస్థ లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు కి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి వెంకటేశ్వర్లు ప్రదానం చేశారు. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ చిత్రకళాకారుడు డాక్టర్. రాంబాబు అధ్యక్షతన ఆదివారం రాత్రి బంజారాహిల్స్ లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ లో ఈ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విశ్వగురు అవార్డు అందుకున్న ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సేవా భావంతో పనిచేస్తూ ప్రతిభను ప్రదర్శిస్తున్న తనలాంటి వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని పేర్కొంటూ, ఈ స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు సమాజ సేవ పట్ల తన బాధ్యతను మరింత పెంచిందని తెలియజేస్తూ, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అధినేత రాంబాబు కి ప్రత్యేకంగా అభినందలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలు అందిస్తూ ప్రతిభను కనబరస్తున్న 26 మంది ప్రముఖులను సత్కరించి ఇండియన్ ఐకాన్ అవార్డులు ప్రదానం చేశారు.

## స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులకు జేజేలు

### గుండు మాధవరావు,పిట్టల సుధాకర్



ఖమ్మం ఆర్సి ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కులు నిలబెట్టుకునేందుకు, కార్మికులకు ఉరితాళ్లుగా మారనున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మెలో పాల్గొని జయప్రదం చేసిన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ కార్మికులందరికీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు అభినందనలు, జేజేలు తెలియజేశారు గురువారం దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో ఖమ్మం రీజియన్ లోని ఆర్టీసీ ఏడు డిపోలలో స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్ ల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల సుధాకర్, ఆర్టీసీ ఐఎన్ టీయుసీ రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు లు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాలు, త్యాగాలు చేసి అనేక కష్టనష్టాలు తో సాధించుకున్న హక్కులు, సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లుగా రూపొందించి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చిందని, కార్మికుల శ్రమను దోచుకునేందుకు విధానాలు రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, హక్కులు, సౌకర్యాలు లేని ఉద్యోగాల కల్పన చేస్తున్నారన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియమకాలు చేపట్టాల్సి ఉండగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఫిక్సుడ్ టర్మ్ ఉద్యోగ నియామకాలు చేస్తూ కార్మికుల శ్రమశక్తిని పెట్టుబడిదారులకు కారు చౌకగా అందించే కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులో విధానంతో పెట్టుబడిదారులకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. వెంటనే విద్యుత్తు బస్సుల విధానంలో మార్పులు చేయాలని ఆర్టీసీలకే విద్యుత్ బస్సుల నిర్వహణను అప్పగించాలన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ 2019 లో అవసరమైన సవరణలు చేయాలన్నారు. భారత కార్మిక వర్గానికి నష్టదయకమై లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

225 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే బాధ్యతగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండలం రెవిన్యూ పరిధిలోని 225 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అతి తక్కువ సమయంలోనే చెక్కులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎంఆర్ఆర్ యువసేన అధ్యక్షుడు బుర్ర మహేందర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్ రైటర్ చేకొండ నరేష్ బాబు గుండెపోటుతో మృతి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 12, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు (45) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. మల్కాజిగిరిలో దశాబ్దాల తరబడి డాక్యుమెంట్ రైటర్‌గా ఆయన సేవలందించారు. ఆయన జర్నలిస్ట్‌గా కూడా పనిచేశారు. మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ద్వారా సభ్యుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారు. వినతిపత్రాల సమర్పణ, సమావేశాల నిర్వహణ వంటి కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ ఉదయం ఆయనకు ఆకస్మిక గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగానే ప్రాణాలు కోల్పోయారని కన్నుమూశారు. ఆయన మరణ వార్తతో మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్, స్థానిక విలేఖరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతుడు చేకొండ నరేష్ బాబు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.

## రైతుల ప్రయోజనాలపై మోడీ అబద్ధాలు

వాణిజ్య ఒప్పందంపై పెద్ద ఎత్తున నిరసనలు

భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి12: భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని భారతీయ కిసాన్ యూనియన్ బికెయు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను తగలబెడతామని తెలిపింది. బికెయు నేత రాకేశ్ తికాయత్ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల పరిరక్షణ గురించి మోడీ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 1992లో భారత్ తన ఆర్థిక వ్యవస్థ తలుపులు తెరిచి విదేశాలను అనుమతించిందని, ప్రస్తుత పరిస్థితి కూడా అలాగే ఉన్నదని ఆయన చెప్పారు. 'భారత్-అమెరికా ఒప్పందం జరిగిన తీరు చూస్తుంటే అది మన దేశానికి ప్రమాదకారిగా కన్పిస్తోంది. కాబట్టి దానిపై మనం గళం విప్పాల్సిందే' అని అన్నారు. ఇది ఏకపక్ష ఒప్పందమని, ఒత్తిడితో కుదుర్చుకున్నదని తికాయత్ చెప్పారు. ఈ ఒప్పందం భారత రైతులకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

## నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి12: గత నాలుగేళ్లుగా అంటే 2021-2025ల మధ్య కాలంలో ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ. 22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ. 19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు.

# యువతరానికి కనెక్ట్ అయ్యే హుషారు పిట్టలు




టాలీవుడ్ యువ నటులు అన్ను, వాసవి గణెళిషన్ జంటగా రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సురేష్ ఫిలింస్ విడుదల చేస్తుండగా. ఈ చిత్ర టీజర్‌ను ప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ ద్వారా ఈ సినిమా గురించి తెలిసిందని, సినిమా చూడగానే ఇది నేటి యువతరానికి బాగా కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ మూవీ అనిపించిందని ప్రశంసించారు. చిత్రంలోని నటీనటులందరూ అద్భుతంగా నటించారని, ప్రేక్షకులకు ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 16 ఏళ్ల కష్టానికి ప్రతిఫలంగా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కావడం ఆనందంగా ఉందన్నారు. తన నిజజీవితంలో చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా, యువతతో పాటు తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక బాధ్యతాయుతమైన కథను వినోదాత్మక శైలిలో రూపొందించానని తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థ ద్వారా సినిమా విడుదల కావడం తన అదృష్టమని పేర్కొన్నారు.నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఈ సినిమా చూసినప్పుడు తనకు షాకింగ్‌గా అనిపించిందని, ప్రథమార్థం యూత్‌ఫుల్‌గా ఉంటూనే ద్వితీయార్థంలో ఎంతో మెచ్యూర్డ్ కంటెంట్ ఉంటుందని చెప్పారు. కంటెంట్ నచ్చడం వల్లే సురేష్ బాబు ఈ సినిమాను సపోర్ట్ చేస్తున్నారని, ఇది అందరిలో బాధ్యతను పెంచే చిత్రమని తెలిపారు.హీరో అన్ను తాను మాసినపల్లి రవి పాత్రలో కనిపిస్తానని చెప్పగా, హీరోయిన్ వాసవి గణెళిషన్ తన తొలి చిత్రంలోని పాత్ర అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంగీత దర్శకుడు చిన్ని చరణ్ మాట్లాడుతూ, ఈ సినిమా తనను మాస్ కమర్షియల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, ఏడేళ్ల అనుభవంతో, కథపై నమ్మకంతో ఈ సినిమాను నిజాయితీగా నిర్మించామని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. అన్ను, వాసవి గణెళిషన్‌తో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి చరణ్-అర్జున్ సంగీతాన్ని అందించారు.




# అప్పలసూరిగా జగపతిబాబు




ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్




స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# సుహాస్ వైవిధ్యంగా హే భగవాన్




వైవిధ్యమైన కథలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్, తాజాగా 'హే భగవాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సీనియర్ నటుడు నరేష్ తన కుటుంబ వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తుంటారు. ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే నిబంధన ఉంటుంది. అయితే తన తండ్రి వ్యాపారాన్ని సుహాస్ టేకోవర్ చేద్దామనుకుంటాడు. ఈ క్రమంలో ఎదురయ్యే సంఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తర్వాత సుహాస్ మరియు శివానీ నాగారం మరోసారి జోడీ కట్టడం ఈ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు గోపీ అచ్చర ఈ చిత్రాన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించడమే కాకుండా, ÷–లకైమాక్స్‌లో ఒక మంచి ఎమోషనల్ టచ్ కూడా ఉంటుందని తెలిపారు. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ నిర్మించగా, బన్నీ వాస్ మరియు వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్నారు.

# విజయ్ దేవరకొండ పెళ్లి ఓటిటి హక్కులు తిరస్కరించిన రౌడీబాయ్



టాలీవుడ్ మోస్ట్ క్రేజీ నటులుగా పేరు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే వార్తలు గత కొద్దిరోజులుగా ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వీరి పెళ్లి వీడియో స్ట్రీమింగ్ హక్కుల కోసం ఒక ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ సంస్థ భారీ మొత్తాన్ని ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఈ ఆఫర్‌ను విజయ్ దేవరకొండ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. గతంలో నయనతార విఘ్నేష్ శివన్ వివాహ వీడియో స్ట్రీమింగ్ విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలు, డాక్యుమెంటరీ విడుదల కావడానికి పట్టిన సమయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ జంట అప్రమత్తమైనట్లు కనిపిస్తోంది. అలాగే తన వ్యక్తిగత జీవితంలోని అత్యంత ముఖ్యమైన వేడుకను వ్యాపారం చేయడం విజయ్‌కి ఇష్టం లేదని, అందుకే ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా అంగీకరించలేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. తమ పెళ్లిని కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుపుకోవాలని వారు భావిస్తున్నట్లు తెలుస్తుంది. తాజా సమాచారం ప్రకారం, ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌లో వీరి వివాహం జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ప్రారంభ మయ్యాయని నెట్టింట కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది అక్టోబర్‌లోనే వీరిద్దరికీ నిశ్చితార్థం పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, ఈ జంట మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఏదేమైనా, తమ అభిమాన నటీనటులు ఒకటవుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్ మార్చండి



మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఘూస్‌ఖోర్ పండత్' సినిమా టైటిల్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దానిని తక్షణమే మార్చాలని నిర్మాతలను ఆదేశించింది. మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టైటిల్ ఓ వర్గాన్ని కించపరిచేలా ఉందని సుప్రీకోర్టులో పిటిషన్ దాఖలుకాగా.. ఈ పిటిషన్‌ని విచారించిన ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ, వాక్ స్వాతంత్య్రం పేరుతో ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని, సమాజంలో ఇప్పటికే ఉన్న విభేదాలను ఇలాంటి టైటిళ్లతో మరింత పెంచవద్దని ఘాటుగా వ్యాఖ్యానించింది. 'పండత్' అనే పదానికి 'ఘూస్‌ఖోర్' (అవినీతిపరుడు) అనే పదాన్ని చేర్చడం వల్ల బ్రాహ్మణ సామాజిక వర్గ మనోభావాలు దెబ్బతింటున్నాయని దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, కొత్త పేరును ఖరారు చేసి అఫిడవిట్ దాఖలు చేసే వరకు సినిమా విడుదలకు అనుమతి లేదని స్పష్టం చేస్తూ స్టే విధించింది. దీనిపై స్పందించిన నెట్‌ఫ్లిక్స్ మరియు దర్శకుడు నీరజ్ పాండే బృందం, కోర్టు ఆదేశాల మేరకు టైటిల్‌ను మారుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్లను తొలగించగా, తదుపరి విచారణ ఫిబ్రవరి 19న జరగనుంది.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగాఅర్హులందరికీ న్యాయం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్, ఫిబ్రవరి 12. (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వో శ జి. మల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661 , 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 ,డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్ ప్రారంభించిన అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్



నారాయణపేట మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర నారాయణపేట జిల్లాలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. వాలీబాల్, కోకో క్రీడల సెలక్షన్స్‌ను అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అలాగే యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. క్రీడలు కేవలం విజయం సాధించడానికే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షిస్తూ, నిర్వాహకులు పోటీలను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి,ూవీజ డైరెక్టర్ శరణప్ప, డివైఎస్ఓ వెంకటేష్, సీఎం కప్ ఇంచార్జ్ సాయినాథ్, నారాయణపేట క్రీడల అధ్యక్షులు వెంకటప్ప, కార్యదర్శి బాలరాజు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు.**
**కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 దీమీూ (144Crpc)అమల్లో ఉంది.**
**ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.**



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద, సిసి కెమెరాలు, ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదుఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 దీమీూ (144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపులుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు అని మోడల్ కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మీడియా పాయింట్ మరియు మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ తో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, జ× శివ శంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## కేవైసి ప్రాముఖ్యతపై ఎస్బీఐ ఆధ్వర్యంలో శిక్షణ




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12 విజన్ ఆంధ్ర కేవైసీ ప్రాముఖ్యతపై ఎస్బిఐ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని గురువారం అడ్డాకుల మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. 2026 ఫిబ్రవరి 09 నుండి 13వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా థీమ్ కేవైసి సేఫ్ బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు అడ్డాకల్ సమన్వయంతో లీడ్ బ్యాంక్ ఆఫీస్ ఆధ్వర్యంలో జిపి అడ్డకల్, ఎంపిడిఓ అడ్డాకల్, జిపి అడ్డాకల్‌లో వాకథాన్ నిర్వహించారు. ఎస్బిఐ అడ్డాకల్ బ్రాంచ్, బస్ స్టేషన్ నుండి అడ్డకల్ పంచాయతీ నిర్వహించారు. అనంతరం జీపీ అడ్డాకల్‌లో శిబిరం అధ్యక్షతన నిర్వహించారుఆర్‌బిఐ ఎల్‌డిఓ దేబోజిత్ బారువా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డిఎన్ చంద్రశేఖర్, ఎస్‌బిఐ అడ్డాకల్ బ్రాంచ్ మానగర్ వి మణిదీప్, సర్పంచ్ దశరథ్ రెడ్డి, డివై సర్పంచ్ సాయి సాగర్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు;కేవైసి ఓవిడి తప్పనిసరి మరియు కేవైసి యొక్క కాలానుగుణ నవీకరణ కోస ప్రాముఖ్యత వివరించారు. సెంట్రల్ ఖ్జ రిజిస్ట్రీ (జఖ్‌ఖి) – ఖ్జ/=వ-ఖ్జ ని సులభతరం చేయడంలో జఖ్జ పాత్రపనిచేయని ఖాతాల పునరుద్ధరణడిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాల నివారణప్రభుత్వ పథకాలు బ్యాంకింగ్ సేవలు

# మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కు మూడు అంచల భద్రత

**ఏజెంట్లు, అభ్యర్థులు, వెంట అగ్గిపెట్టెలు, సిగరెట్లు, వాటర్ బాటిళ్లు, మత్తు పదార్థాలు నిషేధ**
**విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదు**
**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




కరీంనగర్ జిల్లా ప్రతినిధి 12 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గురువారం కరీంనగర్ లోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా పోలీస్ బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిబంధనలు మరియు భద్రతా చర్యలు:క్షుణ్ణంగా తనిఖీలు: కౌంటింగ్ కేంద్రం వెలుపల 100 మీటర్ల దూరం నుండే తనిఖీలు ప్రారంభమవుతాయి. అనుమతి పత్రాలు ఉన్న వారిని మాత్రమే క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతిస్తారు. నిషేధిత వస్తువులు: ఏజెంట్లు, అభ్యర్థులు, సిబ్బంది తమ వెంట అగ్గిపెట్టెలు, సిగరెట్లు, వాటర్ బాటిళ్లు, ద్రవ పదార్థాలు, మరియు ఇతర ఫ్లెమబుల్ (మంటలు చెలరేగే) వస్తువులను తీసుకురావడంపై పూర్తిగా నిషేధం విధించారు. గుర్తింపు కార్డులు తప్పనిసరి: ఎన్నికల కమిషన్ జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. నిరంతర నిఘా: కౌంటింగ్ కేంద్రాల వద్ద మరియు నగర వ్యాప్తంగా నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిఘా ఉంచుతామని సీపీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదని సీపీ స్పష్టం చేశారు. డీజే వినియోగంపై పూర్తి నిషేధం ఉందని, నిబంధనలు అతిక్రమిస్తే డీజే పరికరాలను సీజ్ చేయడమే కాకుండా సంబంధిత వ్యక్తులపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాల వేళ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సీపీ గౌస్ ఆలం కోరారు.

## జెనిత్ బ్లాక్ లిమిడెట్ ఎడిషన్ ప్రకటించిన బిపి

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (విజన్ ఆంధ్ర) : దేశపు ప్రీమియం విస్కీ విభాగంలో అగ్రగామిగా ఉన్న బ్లెండర్స్ ప్రైడ్ తన బీపీ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదల చేసినట్లు పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్ తో కలిపిన లిమిడెట్ ఎడిషన్ అని అన్నారు. మెరుగైన విలాసం, విలక్షణతతు ప్రాధాన్యతనిచ్చే ఆకర్షణీయమైన నలుపు రంగు డిజైన్ లో ఉంచిన జెనిత్ బ్లాక్ ఎడిషన్ అర్హత కలిగిన విస్కీ విజ్ఞుల కోసం సూక్ష్మంగా రూపొందించ బడిందని అన్నారు. మిలియన్ లో ఒకరి కోసం. కేవలం ఒక మిలియన్ బాటిల్స్ యొక్క లభ్యతతో ఈ ఎడిషన్ అరుదైనదని తెలిపారు. పాన్-ఇండియా విడుదల కోసం ప్రణాళిక చేయబడిన, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్ లో మాత్రమే లభిస్తోందని తెలిపారు.

## ముగిసిన శివ స్వాములకు అన్న ప్రసాదం,అల్పాహారం పంపిణీ



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 12 జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో శ్రీలలితా సహస్ర నామ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో14వ వార్షికోత్సవం సందర్భంగా ఓంనగర్ కాలనీ బోర్డు దగ్గర శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు, కాలినడకన వెళుతున్న శివ భక్తులకు గురువారం నాడు మడితో కూడిన అల్పాహారం,అన్న ప్రసాదం పండ్లు పంపిణీ చేసినట్లు శ్రీ లలిత సహస్ర సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మి తెలిపారు.గత ఆరు రోజులుగా శివ స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాదం,ఉదయం పూట రాత్రి సమయంలో అల్పహారం ట్రస్ట్ ద్వారా మహిళా భక్తులచే పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.నేటి మధ్యాహ్నంతో పంపిణీ కార్యక్రమం ముగిసిందనితెలిపారు.సహకరించిన దాతలకు సభ్యులకు పరమశివుని కృపా ప్రాప్తిస్తుందన్నారు. ఈకార్యక్రమంలోట్రస్ట్ సభ్యులు ఆకారపు యాదమ్మ, తిరుపతమ్మ,శారద, దాసర్ల పుష్పలత, సుజాత,రేణుక, జ్యోతి, లావణ్య,లక్ష్మి, వరలక్ష్మి, విశాలాక్షి, రాధా,పావని,అర్చన,కరుణ ,సాయిలీల,మిడిదొడ్డి పాండు రంగయ్య కుటుంబసభ్యులు,ఏ.రామ్మోహన్,నంద కిషోర్,టెంట్ హౌస్ ప్రశాంత్రెడ్డి,రమణ,మహిళలు,కాలనీవాసులు,శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి



సూర్యాపేట ఫిబ్రవరి 12:(విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంభందించి గురువారం జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ లు ఓట్ల లెక్కింపు గదుల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఎక్కడ కూడా లోపలి తలెత్తకుండా సమస్యలు రాకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారుల ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులో ఉన్న అభ్యర్థులను ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించబడుతుందని కలెక్టర్ తెలిపారు. లెక్కింపు గదులలో అభ్యర్థులు ఏజెంట్లు క్రమశిక్షణ పాటించాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్, మున్సిపాలిటీ కేంద్రాలకు మూడు చొప్పున లెక్కింపు గదులు, తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపాలిటీలకు రెండు చొప్పున లెక్కింపు గదులు మొత్తం 13 లెక్కింపు ప్రజలను కేటాయించడం జరిగిందని, ఆయా గదులలో వార్డులు, బ్యాలెట్ల ఆధారంగా లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓట్ల లెక్కింపులో సమర్థవంతంగా విధులు నిర్వహించే సిబ్బందిని కేటాయించాం అన్నారు. లెక్కింపు గదులలో పూర్తి భద్రతతో బారికేడింగ్ చేసి సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశాం అన్నారు. లెక్కింపు కేంద్రాలలోకి ఎవరు కూడా సిరా సీసా, వాటర్ బాటిల్స్ మంటను ప్రేమించే వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రం వద్ద ఐదు అంచెల పోలీసు భద్రతను ఏర్పాటు చేశామని కళాశాల ప్రాంగణమంతా పోలీసు భద్రతలో ఉందని తెలిపారు. లెక్కింపు గింజలు నిర్వర్తించే సిబ్బంది, లెక్కింపుకు వచ్చే అభ్యర్థులు ఏజెంట్లు అధికారులు వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వాహనాలు పునరుద్ధరించడానికి ప్రణాళిక ప్రకారం పని చేస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్ లో వద్ద హాయిగా పోలీసులతో సహారా నిర్వహిస్తున్నామని తెలిపారు. లెక్కింపు గదులు పూర్తి భద్రతలో ఉన్నాయని సీసీ కెమెరాలు అన్ని గా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమం నందు స్థానిక ఆర్డిఓ వేణుమాధవ్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 2026 ఆర్థిక అక్షరాస్యత దినోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(విజన్ ఆంధ్ర)ఆర్ బి ఐ ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 13 వరకు కే వై సి సురక్షితమైన బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు" అనే థీమ్‌తో 2026 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ థీమ్‌కు అనుగుణంగా, ఎఫ్ ఎల్ డబ్ల్యూ 2026 దృష్టి మీ కస్టమర్‌ను తెలుసుకోండి (కే వై సి) అవసరాలు, సెంట్రల్ కే వై సి రిజిస్ట్రీ (సి కె వై సి), నవీకరించబడిన కే వై సి ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత, ఖాతా పరిశుభ్రత మరియు క్రమశిక్షణ మరియు కే వై సి సంబంధిత మోసాలు మరియు ఖాతాల దుర్వినియోగం, డబ్బు మ్యూలింగ్‌తో సహా జాగ్రత్త గురించి ప్రజలకు అవగాహన పెంచడంపై ఉంటుంది. దీనికి సంబంధించి మేము దోమకొండ పట్టణంలో కే వై సి, రెక్కీ నీ నవీకరించమని నినాదాలు చేస్తూ వాక్‌టన్ నిర్వహించాము. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ జె. చంద్రశేఖర్, దోమకొండ సర్పంచి ఐరేని నర్సయ్య ,దోమకొండ ఎం పి ఓ రవికుమార్, దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మధు, మేనేజర్ ఎన్ డి సి సి బి.మేనేజర్ కెనరా బ్యాంక్ ఇతరులు పాల్గొన్నారు.

# కాన్పూర్‌లో పాదచారులపై లంబోర్గి కారు

## ఘటనలో వ్యాపారవేత్త కుమారుడి అరెస్ట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12: ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పాదచారుల పైకి లంబోర్గిని కారు దూసుకెళ్లిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి కారణమైన కారును నడిపిన ప్రముఖ పొగాకు వ్యాపారి కేకే మిశ్రా కుమారుడు శివంను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత ఈ అరెస్టు చోటుచేసుకుంది. కాన్పూర్‌లోని వీఐపీ రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం వేగంగా వస్తున్న లంబోర్గిని కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న పాదచారులు, వాహనాల పైకి అది దూసుకెళ్లింది. దీనికి ముందు ఈ లగ్జరీ కారు ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కారు నడిపింది శివం మిశ్రానే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమంలో గురువారం ఉదయం అతడిని అరెస్టు చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. బుధవారం ఈ కేసులో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.